TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 212 | ఎడిటర్ : ఎం. రమేష్ | బుధవారం, జులై 03, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## లోక్ సభ సమావేశాలు నిరవధిక వాయిదా !

న్యూఢిల్లీ,జూలై2(పీపుల్స్ మోటివేషన్): లోక్ సభ సమావేశాలు నిరవధిక వాయిదా పడ్డాయి. జూన్ 24వ తేదీన సమావేశాలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. జూన్ 24, 25వ తేదీల్లో కొత్త సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. 26వ తేదీన 18వ లోక్ సభ స్పీకర్‌గా ఓం బిర్లా తిరిగి ఎన్నిక అయ్యారు. 27వ తేదీన లోక్ సభ, రాజ్యసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. 28వ తేదీను ఉభయ సభల సాధారణ కార్యకలాపాలు జరిగాయి. జూలై 1, 2వ తేదీల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సభలో చర్చ జరిగింది. మంగళవారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ సభ తీర్మానం చేసింది.ఆ వెంటనే సభను స్పీకర్ ఓం బిర్లా నిరవధికంగా వాయిదా వేశారు.షెడ్యూల్ ప్రకారం బుధవారంతో సభా సమావేశాలు ముగియాల్సి ఉంది. ఒకరోజు ముందే సమావేశాలు వాయిదా వేశారు. నీట్ యూజీ పేపర్ లీక్ అంశంపై సభలో చర్చ జరపాలని విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కానీ అంతలోనే సభ వాయిదా పడింది. రాష్ట్రపతి ప్రసంగంపై ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపే ప్రసంగం తర్వాత సభ వాయిదా పడింది. సభ నియమాల ప్రకారం నిర్దేశించిన అంశంపై మాత్రమే చర్చించేందుకు అవకాశం ఉంటుంది. ప్రత్యేక చర్చ జరపాలంటే బీఏసీలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.



## నేడు ఢిల్లీకి సిఎం చంద్రబాబు

**రాష్ట్రానికి సాయంపైనే ప్రధానంగా దృష్టి**

**ప్రధాని మోదీ, నిర్మలా సీతారామన్‌లతో చర్చలు**



**అమరావతి,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సంబంధించిన ప్రతిపాదనలపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం సాయంత్రం దిల్లీకి వెళ్లనున్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి చేపట్టే దిల్లీ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులతో చర్చలు జరపనున్నట్టు సమాచారం. విభజన హామీల అమలుపైనా చర్చించే అవకాశముంది. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, తదితర అంశాలపై కేంద్రంలోని ఎన్డీయే నేతలతో చంద్రబాబు చర్చించనున్నట్టు తెలుస్తోంది. గత ఐదేళ్లలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను అధికారులు ఇప్పటికే సేకరించారు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి హస్తినకు వెళ్తుండడంతో చంద్రబాబు పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. సాయంత్రం 5 గంటలకు ఉండవల్లిలోని ఆయన నివాసం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో గన్నవరం వెళతారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో చంద్రబాబు ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులు, తదితర అంశాలపై కేంద్రంలోని ఎన్డీయే నాయకులతో సీఎం చంద్రబాబు చర్చించనున్నట్టుగా తెలుస్తోంది. గత ఐదేళ్లలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను అధికారులు ఇప్పటికే సేకరించారు. రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వ పెద్దల వద్ద చంద్రబాబు ప్రస్తావించనున్నారు. కాగా ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి రాష్ట్రంలో పాలనను గాడిలో పెట్టడంపై సీఎం చంద్రబాబు పూర్తిస్థాయిలో దృష్టిసారించారు. గత ప్రభుత్వ పాలన వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో రాష్ట్ర పురోగతి కోసం చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా అందుబాటులో ఉన్న అన్ని అంశాలపై ఫోకస్ చేస్తున్నారు.

## గతమంతా కుంభకోణాలు.. అవినీతిమయం

దేశాన్ని దివాళా తీయించిన కాంగ్రెస్ పాలన

దశాబ్దాలుగా బుజ్జగింపు రాజకీయాలు సాగించారు

ఈ పదేళ్లలో దేశం అన్నిరంగాల్లో దూసుకు పోతోంది

రక్షణరంగం ఆధునీకతను సంతరించుకుంది

కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశాం

వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం

ఎపి సహా అనేక రాష్ట్రాల్లో ఎన్‌డిఎ పాలన ఏర్పడింది

రాహుల్‌గాంధీవి పిల్ల చేష్టలు..హిందువులను అవమానించారు

ఈ దేశం రాహుల్‌ను ఎప్పటికీ క్షమించదు

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధానిమోడీ

మోడీ ప్రసంగిస్తుండగా మణిపూర్ అంటూ నినాదాల హోరు

6

## గత ప్రభుత్వ విధానాలతో నిర్మాణరంగం కుదేలు

**ఇసుక మాఫియాతో దెబ్బతిన్న సామాన్యులు**

**ఉచిత ఇసుక పాలసీతో గతంలో మంచి ఫలితాలు**

**ధరల పెరుగుదలపైనా కార్యాచరణ సిద్ధం**

**అధికారులు, మంత్రులతో సమీక్షలో సిఎం చంద్రబాబు**



**అమరావతి,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

గత ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యల్లో ఉన్నారని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. ధరల పెరుగుదల వల్ల సామాన్యులు ఇక్కట్లు పడుతున్నందున ధరల నియంత్రణపైనా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇసుక, రోడ్లు, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణపై సచివాలయంలో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా సమీక్షలు నిర్వహించారు. పాలనలో మార్పు స్పష్టంగా కనిపించేలా.. అధికారులు వేగంగా పని చేయాలని తేల్చిచెప్పారు.

## అమ్మాయి మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

ప్రియుడితో కలసి కాశ్మీర్‌లో ఉంటున్నట్లు గుర్తింపు

ప్రభుత్వం తలచకుంటే ఏమయినా చేయగలదు

ఉప్పాడ తీరం కోతపైనా అధ్యయనం చేస్తా

మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

2



## ఘనంగా వైఎస్ జయంత్యుత్సవాల నిర్వహణ

విజయవాడ వేదికగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పట్లు

తెలంగాణ సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టిలకు ఆహ్వానం

నేరుగా కలసి ఆహ్వానం అందించిన పిసిసి చీఫ్ షర్మిల

2



## కాకినాడలో ద్వారంపూడి అనుచరుల వీరంగం

**అనుమతిలేని భవనంపై అధికారుల నోటీసులతో రచ్చ**

**కాకినాడ,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

కాకినాడలో వైకాపా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అనుచరులు వీరంగం సృష్టించారు. కాకినాడ గుడారిగుంటలో ద్వారంపూడి ప్రధాన అనుచరుడైన బల్లా సూరిబాబు రెండు అంతస్తుల భవనం నిర్మించారు. అనుమతి లేకుండా ఈ నిర్మాణం చేపట్టినట్లు నగర పాలక టౌన్ ప్లానింగ్ అధికారులు గుర్తించి అక్కడికి వచ్చారు. దీంతో పోలీసులు, అధికారులు.. ద్వారంపూడి అనుచరులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ద్వారంపూడి కూడా ఘటనా స్థలికి చేరుకుని అధికారులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో తోపులాట జరగడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టౌన్ ప్లానింగ్ అధికారి, మాజీ ఎమ్మెల్యే కాసేపు చర్చలు జరిపారు. అనంతరం అక్కడి నుంచి ద్వారంపూడి వెళ్లిపోయారు. ఈ క్రమంలో బల్లారి సూరిబాబు.. తెదేపా నాయకులను తీవ్రమైన పదజాలంతో దూషించారు. వచ్చేది మా ప్రభుత్వమే అంతు చూస్తానంటూ వీరంగం వేశారు. స్పెషల్ పోలీసులు కూడా రంగంలోకి దిగి ద్వారంపూడి అనుచరులను అక్కడి నుంచి చెదరగొట్టారు. అనంతరం టౌన్‌ఎ÷-లానింగ్ సిబ్బంది అక్రమ నిర్మాణం కూల్చివేత ప్రక్రియను చేపట్టారు.



## వినూత్నంగా ఆలోచించండి

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

వారానికో రోజు క్షేత్ర స్థాయి పర్యటన

నెలకోసారి జిల్లా అధికారులతో సమీక్ష

త్వరలోనే సీఎం జిల్లాల పర్యటనలు

ఐఏఎస్ అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం



7

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

## ఘనంగా వైఎస్ జయంత్యుత్సవాల నిర్వహణ

**విజయవాడ వేదికగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**

**తెలంగాణ సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టిలకు ఆహ్వానం**

**నేరుగా కలసి ఆహ్వానం అందించిన పిసిసి చీఫ్ షర్మిల**

**హైదరాబాద్,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

దివంతగ వైఎస్ జయంత్యుత్సవాలకు హాజు కావాలని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ షర్మిల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో సమావేశం అయ్యారు. జూలై ఎనిమిదో తేదీన వైఎస్ 75వ జయంతిని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు విజయవాడలో భారీ ఏర్పాట్లు చేసుకుటున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల్ని ఆహ్వానిస్తున్నారు. రాహుల్ గాంధీ కూడా వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎంలను కూడా షర్మిల ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలను కలిసి షర్మిల ఆహ్వానించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉన్న వారినందర్నీ ఆహ్వానిస్తున్నారు. తెలంగాణలో షర్మిల సొంత పార్టీ పెట్టుకున్న సమయంలో కూడా వైఎస్ జయంతిని భారీగా నిర్వహించారు. కానీ అతి తక్కువ మంది మాత్రమే హాజరయ్యారు. అప్పట్లో షర్మిల వేరే పార్టీ పెట్టుకోవడమే దీనికి కారణం. ఈసారి పెద్ద ఎత్తున తెలంగాణలోని వైఎస్ ఆత్మీయులు విజయవాడలో జరగబోయే వైఎస్ జయంతి వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి పాల్గొంటారా లేదా అన్నదానిపై అధికారిక ప్రకటన త్వరలో వచ్చే అవకాశం ఉంది. భట్టి విక్రమార్క ఇప్పటికీ వైఎస్ ఫోటోను తన ఇంట్లో ఉంచుకుంటారు. రాజకీయంగా ఏ కార్యక్రమం చేపట్టినా ఆయనకు దండం పెట్టుకునే బయలుదేరుతారు. తెలంగాణలో అనేక మంది సీనియర్ నేతలకు వైఎస్ తో కలిసి పని చేశారు. ఈ క్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు లాంటి వారు కూడా వైఎస్ విధేయులే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇమేజ్ ను కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉంది. వైసీపీలోని వైఎస్ ఆత్యంత ఆత్మీయులకు కూడా ఆహ్వానాలు పంపుతున్నట్లుగా తెలుస్తోంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసలైన వారసురాలిగా ప్రజల్లో గుర్తింపు పొందేందుకు షర్మిల ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించడాన్ని టాస్క్ గా తీసుకున్నారు. అదే సమయంలో వైసీపీ నేతలు వైఎస్ జయంతి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదు. ఓటమి భారంలో ఉన్నవారు.. వైఎస్ జయంతి వేడుకలు నిర్వహించే పరిస్థితుల్లో లేరు. అయితే ఇప్పుడు షర్మిల ఘనంగా వైఎస్ జయంతిని వ్యూహాత్మకంగా నిర్వహిస్తున్నందున తాము పట్టించుకోకపోతే వైఎస్ అభిమానులంతా కాంగ్రెస్ వైపు వెళ్లిపోతారన్న ఆందోళన వైసీపీలో వ్యక్తమవుతోంది. అందుకే తమ పార్టీ నేతల్ని వైఎస్ జయంతి కార్యక్రమానికి వెళ్లకుండా చేయాలని అనుకుంటున్నారు. కానీ కొంత మంది నేతలు మాత్రం.. కాంగ్రెస్ వైపు చూస్తున్నారని వారు.. వెళ్లే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ , లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, ఇతర పెద్దలతో పాటు .. ఏపి, తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల నాయకులు, ప్రముఖులు హాజరు కానున్నారు. ఇప్పటికే తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సహా పలువురు మంత్రులను షర్మిల ఆహ్వానించారు. పార్టీలకు.. రాజకీయాలకు అతీతంగా ఈ కార్యక్రమానికి వైఎస్ అభిమానులు హాజరై మహానేత జ్ఞాపకాలను స్మరించుకోవాలని .. వైఎస్సార్ ఎంతో కష్టపడిన పార్టీకి అధ్యక్షురాలిగా ఉండటం .. ఆయన బిడ్డగా తనకు ఎంతో గొప్పవరమని వైఎస్ షర్మిల అన్నారు.

## హన్మకొండ బిఆర్ఎస కార్యాలయానికి నోటీసులు

**అనుమతులు లేవంటూ మున్సిపల్ కార్పోరేషన్ తాఖీదు**

**హనుమకొండ,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

హన్మకొండ జిల్లా భారత రాష్ట్ర సమితి కార్యాలయానికి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. హనుమకొండ బాల సముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం భవనానికి అనుమతులు లేవంటూ హనుమకొండ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులకు నోటీసులు జారీ చేశారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కాజీపేట సర్కిల్ నుండి ఈ నోటీసులు జూన్ 25వ తేదీన జారీ అయ్యాయి. నోటీసులు జారీ సమాచారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఈ నోటీసులు జారీ చేశారు. పార్టీ ఆఫీస్ కోసం ల్యాండ్ కేటాయింపు, బిల్డింగ్ పర్మిషన్ పత్రాలను మూడు రోజుల్లో అనుమతి పత్రాలు అందజేయాలని లేదంటే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీస్ లో పేర్కొన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కూడా అన్ని జిల్లాల్లో కార్యాలయాలు నిర్మించుకుంది. ఆయా కార్యాలయాలకు స్థలాలను కూడా ప్రభుత్వం వద్దనే తీసుకున్నారు. నిర్మాణాలు చేశారు. అయితే వరంగల్ పార్టీ ఆఫీసుకు మాత్రం అనుమతులు లేవని నోటీసులు జారీ చేయడం ఆసక్తికరంగా మారింది. అంతే కాదు పార్టీ ఆఫీస్ కోసం ల్యాండ్ కేటాయింపు, బిల్డింగ్ పర్మిషన్ పత్రాలను సమర్పించాలని అధికారులు ఆదేశించారు. నోటీసుల సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారులు కేవలం మూడు రోజులు గడువు మాత్రమే ఇచ్చారు. దాదాపుగా వారం పూర్తయింది.ఇప్పుడు మున్సిపల్ అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

## మాజీ సిఎం జగన్ ఇంటి వద్ద అడ్డంకులు తొలగింపు

**గుంటూరు,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

వైకాపా హయాంలో గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మాజీ సీఎం జగన్ నివాసం చుట్టూ సామాన్యులెవరూ వెళ్లకుండా ఆంక్షలు విధించి ఇబ్బందులకు గురిచేశారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడ్డాక ఆ మార్గంలోని అడ్డంకులను ఒక్కొక్కటిగా తొలగిస్తున్నారు. తాజాగా, సోమవారం రాత్రి జగన్ నివాసానికి వెళ్లే నాలుగు లైన్ల రహదారిలో రాకపోకలు మరింత సుగమమయ్యేలా చర్యలు చేపట్టారు. వాహనాలను నిలిపివేయకుండా వెళ్తే కట్టడి చేసే టైర్ కిల్లర్లు ), హైడ్రాలిక్ బుల్లెట్లను క్రేన్ సాయంతో తీసివేశారు. ఇవన్నీ విద్యుత్‌తో పనిచేస్తాయి. వీటితో పాటు రోడ్డుపై వేసిన రెయిన్ ప్రూఫ్ టెంట్లు, ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం వైపున ఉన్న పోలీసు చెక్‌పోస్టును సైతం ఎత్తివేశారు. తొలగించిన సామగ్రిని లారీలో తరలించారు. రహదారి వెంట కంటైనర్లు మాత్రం అలాగే ఉన్నాయి.

# ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్‌లో పెను విషాదం

**సత్సంగ్ కార్యక్రమంలో తీవ్ర తొక్కిసలాట**

**దాదాపు 87మంది మృతి చెందినట్లు గుర్తింపు**

**సమీప ఆస్పత్రులకు క్షతగ్రాత్రుల తరలింపు**

**ప్రధాని మోడీ, సిఎం యోగీ తదితరుల దిగ్భ్రాంతి**

**సంఘటనా స్థలంలో ముమ్మరంగా సహాయక చర్యలు**

**లక్నో,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్ లో పెను విషాదం చోటుచేసుకుంది. ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాటలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాదాపు 87 మంది ప్రాణాలు కోల్పోయారు. రతిభాన్‌పుర్‌లో శివారాధన కార్యక్రమ సమయంలో తొక్కిసలాట జరగడంతో ఈ దుర్ఘటన సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. వారిలో మహిళలు చిన్నారులు ఉన్నారు. వెంటనే వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ దుర్ఘటనపై హాథ్రస్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశీష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేస్తోంది. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నాం. 50-60 మంది వరకు మృతిచెందినట్లు వైద్యులు చెబుతున్నారు. ఇది ఓ ప్రైవేటు కార్యక్రమం. సబ్ డివిజినల్ మెజిస్ట్రేట్ అనుమతి ఇచ్చారు. అధికారులే భద్రతా ఏర్పాట్లు చేశారు. కానీ, మిగతా ఏర్పాట్లను నిర్వాహకులే చేసుకున్నారు. క్షతగాత్రులు, మృతుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలపైనే దృష్టిసారించాం అని తెలిపారు. దీనికితోడు ఎటా జిల్లాకు చెందిన 27మంది మృతి చెందినట్లు అక్కడి అధికారులు ధ్రువీకరించారు. ఇప్పటివరకు పలు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకువచ్చారు. గాయపడినవారికి చికిత్స అందుతోంది. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడవుతాయని ఇటా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉమేశ్ త్రిపాఠి మీడియాకు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ విషాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే ఘటనా స్థలం వద్దకు వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని అధికారులను ఆదేశించారు. హాథ్రస్ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తదితరులు విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు యూపీ ప్రభుత్వంతో నిరంతరం టచ్‌లో ఉన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నాని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు.'ఉత్తర్‌ప్రదేశ్ ఘటన బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాని అమిత్ షా, తెలిపారు. హాథ్రస్ ఘటనలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. స్థానిక యంత్రాంగం అన్ని విధాలుగా సాయాన్ని అందిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. క్షతగాత్రులకు చికిత్స అందించాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. 'ఇండియా' కూటమి శ్రేణులు సహాయక చర్యల్లో భాగం కావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. భోలే బాబా సత్సంగం కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో తొక్కిసలాట జరిగినట్లు పేర్కొంటున్నారు.

## అమ్మాయి మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

**ప్రియుడితో కలసి కాశ్మీర్‌లో ఉంటున్నట్లు గుర్తింపు**

**ప్రభుత్వం తలచకుంటే ఏమయినా చేయగలదు**

**ఉప్పాడ తీరం కోతపైనా అధ్యయనం చేస్తా**

**మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

**కాకినాడ,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇటీవల తన కూతురు కిడ్నాప్‌నకు గురైందని ఓ మహిళ నాకు ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశాం. పోలీసులు అద్భుతంగా పనిచేసి జమ్మూకశ్మీర్‌లో ఆ అమ్మాయి ఆచూకీ గుర్తించారు. 9 నెలల క్రితం మిస్సయిన అమ్మాయి కేసును 48 గంటల్లో ఛేదించారు. అక్కడి పోలీసుల సాయంతో వారిని విజయవాడ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే ప్రభుత్వం తలచుకుంటే ఏం చేయగలదు అని నిరూపించడానికే అని అన్నారు. గత అయిదేళ్లలో ఎంత మంది ఆడపిల్లలు అదృశ్యమైనా అప్పటి ప్రభుత్వంలో కదలిక రాలేదు. ప్రస్తుత పాలనలో జరిగిన మార్పును ప్రజలు గమనించాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ఆడపిల్లల అదృశ్యంపైన పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసేలా చూస్తానని అన్నారు. పోలీసుల సంఖ్యాబలం పెరగాల్సిన అవసరం ఉంది. ఉప్పాడ తీరం కోతకు గురవుతున్న నేపథ్యంలో దాన్ని ఎలా రక్షించుకోవాలనే అంశంపై క్షేత్రస్థాయి పర్యటన చేస్తా. ఈ పర్యటన పూర్తయ్యేలా సహకరించాలని అక్కడి యువతను కోరుతున్నా. తీరం కోత గురించి నిపుణుల బృందం అధ్యయనం చేస్తుంది. ఎక్కువ మంది తెలుగు వాళ్లు విదేశాల్లో ప్రస్తుతం సీఈవోలుగా ఉన్నారు. మనదేశానికి, రాష్ట్రానికి సంబంధించిన యువత ప్రతిభను ఇక్కడే వినియోగించుకునేలా అవకాశాలు కల్పించాలి. శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలని పవన్ కల్యాణ్ అన్నారు.

## డిప్యూటి సిఎం సీరియస్ వార్నింగ్‌తో కేసు పరిష్కారం

**మిస్సింగ్ కేసులను వెంటనే కనిపెట్టిన పోలీసులు**

**జమ్ములో జంటను గుర్తించిన ప్రత్యేక బృందం**

**భీమవరం,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

భీమవరానికి చెందిన శివకుమారి కుమార్తె 9 నెలల కిందట మిస్ అయింది. అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసింది కానీ.. పోలీసులు నిర్లక్ష్యం చేశారు. ఎవరికి గోడు వెళ్లబోసుకున్నా వినిపించుకున్న వారు లేరు. కానీ జనసేన అధినేత , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు తమ బాధ వెల్లడించిన వారంలోనే వారికి ఉపశమనం లభించింది. వారి కుమార్తె ఆచూకీ తెలిసింది. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పవన్ కల్యాణ్ ప్రజాదర్బార్ నిర్వహించారు. విజయవాడలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో భీమవరానికి చెందిన శివకుమారి పాల్గొన్నారు. విజయవాడలో చదువుకుంటున్న తన కుమార్తె మైనర్ అనీ... ఆమెను ప్రేమ పేరిట ట్రాప్ చేసి కిడ్నాప్ చేశారని, గత తొమ్మిది నెలలుగా ఆమె జాడ తెలియడం లేదని పవన్ కల్యాణ్ ముందు కన్నీటితో మొరపెట్టుకుంది. మాచవరం పోలీస్ స్టేషన్లో దీనిపై ఫిర్యాదు చేశామని, తమ కూతురు జాడ తెలిసినా పోలీసులు స్పందించడం లేదని వేదన చెందారు. కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీని పరిశీలించిన వెంటనే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాచవరం సీఐకు ఫోన్ చేసి కేసు వివరాలు తెలుసుకున్నారు. దీనిపై చర్యలకు ఆదేశించారు. పార్టీ నాయకులను, బాధితులను పార్టీ ఆఫీస్ వాహనంలోనే మాచవరం పోలీస్ స్టేషన్ కు పంపించారు. స్వయంగా డిప్యూటీ సీఎం ఆదేశించడంతో పోలీసులు కేసును సీరియస్ గా తీసుకున్నారు. యువతి విజయవాడ రామవరప్పాడుకు చెందిన యువకుడుతో జమ్మూలో ఉన్నట్లు గుర్తించి ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. జమ్మూ నుంచి ఇద్దరినీ విజయవాడకు స్పెషల్ టీం తీసుకు వస్తోంది. పవన్ కల్యాణ్ గతంలో ఏపీలో యువతుల మిస్సింగ్ కేసులు ఎక్కువగా ఉన్నాయని ఆరోపించారు. జాతీయ గణాంకాలు కూడా అదే చెప్పాయి. ఇప్పుడు స్వయంగా ఆయన ఓ మిస్సింగ్ కేసుపై దృష్టి పెట్టి ..పోలీసుల్ని పరుగులు పెట్టించడంతో ఇతరు మిస్సింగ్ కేసులపై అధికారులు దృష్టి పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఎపిలోనూ అనుమతుల్లేకుండా వైసిపి నిర్మాణాలు

**హైకోర్టు స్టేటస్‌కోతో ఆగిన కూల్చివేతలు**

**అమరావతి,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో వైసీపీ కార్యాలయాల అంశం వివాదాస్పదమయింది. వైసీపీ అన్ని జిల్లాల్లోనూ భారీ ప్యాలెస్‌ల తరహాలో నిర్మాణాలు చేపట్టింది. ఒక్క జిల్లాలో మినహా మరే జిల్లాలోనూ అనుమతులు లేకపోవడంతో మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు. వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అప్పటికే మంగళగరిలో నిర్మిస్తున్న పార్టీ కార్యాలయాన్ని తెల్లవారు జామున కూల్చేశారు. మిగతా కార్యాలయాలను కూడా కూల్చేస్తారన్న ఆందోళనతో వైసీపీ పార్టీ అత్యవసరంగా కోర్టును ఆశ్రయించింది. హైకోర్టు ఈ పిటిషన్లపై విచారణ జరిపి స్టేటస్ కో విధించింది. తుది తీర్పును రిజర్వ్ చేసింది. తీర్పు చెప్పే వరకూ తదుపరి చర్యలు తీసుకోవద్దని తెలిపింది. ఇప్పుడు కోర్టు ఏ నిర్ణయం ప్రకటిస్తుందన్నదానిపైనా వైసీపీ ఆఫీసుల భవితవ్యం ఆధారపడి ఉంటుంది. అక్రమ కట్టడాలను కాపాడమని ఏ కోర్టు చెప్పదని తీర్పు రాగానే కూల్చివేతలు ఖాయమని టీడీపీ నేతలంటున్నారు. అలాంటి పరిస్థితే తెలంగాణలో బీఆర్ఎస్ ఆఫీసుకు రావడంతో... ఇక్కడ కూడా కూల్చివేతల్లాంటి చర్యలు తీసుకుంటారా అన్న చర్చ ప్రారంభమయింది.

## లిఫ్ట్‌లో పడి పూజారి దుర్మరణం

**హైదరాబాద్,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

సికింద్రాబాద్ ఈస్ట్ మారేడ్ పల్లిలో విషాదం చోటుచేసుకుంది. ఓ ఇంట్లో పూజ చేయడానికి వెళ్లిన పూజారి మంగళవారం రన్నింగ్ లిఫ్ట్ కిందపడి మృతి చెందాడు. తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ విషాదం జరిగింది. మారేడ్ పల్లిలోని ఓ వ్యక్తి ఇంట్లో పూజ నిర్వహించడానికి వచ్చిన పూజారి నర్సింహమూర్తి లిఫ్ట్ రాక ముందే గేట్ తెరచి అందులోకి ప్రవేశించాడు. దీంతో లిఫ్ట్ గ్రౌండ్ లో పడిపోయాడు. అంతలోనే పైనుంచి లిఫ్ట్ వచ్చి మీద పడిపోయింది. దీంతో పూజారి నర్సింహమూర్తి చనిపోయారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

## రాష్ట్రంలో కొత్తగా పలు జిల్లాలకు కలెక్టర్లు

**11మందిని బదిలీ చేస్తూ సిఎస్ ఉత్తర్వులు**

**శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా స్వప్నిల్ దినకర్**

**అమరావతి,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో 11 మంది ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం బదిలీ చేసింది. వివిధ జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది. వివిధ జిల్లాల కలెక్టర్లుగా నియమించింది. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా స్వప్నిల్ దినకర్‌ను బదిలీ చేసింది. ఇక పార్వతీపురం జిల్లా కలెక్టర్‌గా ఏ శ్యామ్ ప్రసాద్‌ని నియమించింది. అనకాపల్లి జిల్లా కలెక్టర్‌గా కె. విజయ, కోనసీమ జిల్లా కలెక్టర్‌గా మహేష్ కుమార్ , పల్నాడు జిల్లా కలెక్టర్‌గా పి. అరుణ్ బాబు, నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ఆనంద్, తిరుపతి జిల్లా కలెక్టర్‌గా డి. వెంకటేశ్వర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకురి శ్రీధర్, కడప జిల్లా కలెక్టర్‌గా తోలేటీ శివశంకర్, సత్యసాయి జిల్లా కలెక్టర్‌గా చేతన్, నంద్యాల జిల్లా కలెక్టర్ బి. రాజకుమారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌గా హారేందిరా ప్రసాద్‌ను నియమించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఈ రోజు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాష్ట్రంలోని నలుగురు సీనియర్ ఐపీఎస్‌లను ఇటీవల బదిలీ చేసింది. ఆ కొద్ది రోజులకే పలువురు ఐఏఎస్ అధికారులను సైతం ఏపీ ప్రభుత్వం బదిలీ చేయడం గమనార్హం. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఇటీవల కొలువు తీరింది. ఆ క్రమంలో సుపరిపాలన చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో పలువురు ఉన్నతాధికారులను బదిలీ చేస్తున్న విషయం విదితమే.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం | జులై | 03 | 2024



# ప్రజా సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యే హెల్ప్ లైన్ పుస్తకం





పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యాం కుమార్

**పత్తికొండ, జూలై 02 (పీపుల్స్ మోటివేషన్) :**

పత్తికొండ నియోజకవర్గ ప్రజలు సమస్యల పరిష్కారం కోసమే ఎమ్మెల్యే హెల్ప్ లైన్ పుస్తకాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కే .ఈ. శ్యామ్ కుమార్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ... పత్తికొండ నియోజకవర్గం పరిధిలోని ఆయా గ్రామాలలోని ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే ఆ సమస్యలను నేరుగా పత్తికొండ టిడిపి కార్యాలయంలో ఉన్న ఎమ్మెల్యే హెల్ప్ లైన్ పుస్తకంలో నమోదు చేయాలని అన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉంటే ఆ సమస్యను తమ పేరును మొబైల్ నెంబర్ రాసిపోతే ఆ సమస్య పరిష్కారం చేసి ఫోన్ ద్వారా మీ సమస్య పరిష్కారమైందని వారికి తెలియపరుస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ఎక్కడైనా పెన్షన్లు, హౌసింగ్, రేషన్ కార్డ్స్, ఫీల్డ్ అసిస్టెంట్, డీలర్ షిప్పు వంటివి మేము ఇప్పిస్తామని గ్రామాలలో ఎవరైనా నాయకులు కార్యకర్తలు డబ్బులు వసూలు చేస్తే క్రమశిక్షణ చర్యలు చేపట్టి పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేస్తామని హెచ్చరించారు. ఇవే కాక ఏవైనా సమస్య మేము పరిష్కారం చేస్తాం మాకు డబ్బులు ఇవ్వండని ఎవరైనా అడిగినా, ఎమ్మెల్యే పేరు చెప్పి డబ్బులు అడిగితే వారి తాటతీస్తామని అన్నారు. సమస్యలు ఉంటే నేరుగా టిడిపి కార్యాలయానికి వచ్చి ఈ పుస్తకం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పత్తికొండలో టీచ్ టూల్‌పై శిక్షణ కార్యక్రమం





**పత్తికొండ, జులై 02 (పీపుల్స్ మోటివేషన్) :**

పత్తికొండ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు స్లాట్ కార్యక్రమంలో భాగంగా టీచ్ టూల్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి రమేష్ తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం జూలై 10వ తేదీ వరకు ఉంటుందని అన్నారు. మండలాల వారీగా ఎంపిక చేయబడిన ఉపాధ్యాయులు శిక్షణ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. శిక్షణ అనంతరం నిర్వహించే టీచ్ ప్రైమరీ, సెకండరీ పరీక్షలు ఉత్తీర్ణులు కావాలని సూచించారు.కార్యక్రమంలో శిక్షణ రాష్ట్ర పరిశీలకులు గా వ్యవహరిస్తున్న శారదా దేవి పాల్గొన్నారు. వీరాంజనేయులు, రంగన్న, అగస్టీన్, నాగరాజు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమాలలో మండల పార్క్ టైం ఇన్స్ట్రక్టర్లు బడే సాహెబ్ ,పరమేష్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ తులసీదర్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న "చేయూత" నిధులు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలి





## చేయూత నిధులు తమ అకౌంటులకు జమ చేయలేదంటూ దేవనకొండ ఎంపీడీవో కార్యాలయం ముందు మహిళల ధర్నా

**దేవనకొండ, జులై 02 (పీపుల్స్ మోటివేషన్):-**

గత ప్రభుత్వ హయాంలో ప్రకటించిన వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా మహిళలకు ప్రతి ఏటా ఇచ్చే చేయూత నిధులను తమకు రాలేదంటూ మండల కేంద్రానికి చెందిన మహిళలు మంగళవారం నాడు స్థానిక దేవనకొండ ఎంపీడీవో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతుగా మాజీ ఎంపిటిసి సభ్యులు ఎమ్. నరసరావు, సిపిఐ నాయకులు కండప్ప, అశ్వద్ధామ, భాస్కర్, మధు లు మాట్లాడుతూ... న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రస్తుత ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటూ తక్షణమే ఎవరైతే అర్హులు ఉన్నారో వారి ఖాతాల నందు చేయూత నిధులను జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఈ ఓ ఆర్ డి సూర్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ రుబిక, జూనియర్ అసిస్టెంట్ చరణ్ కి ఇవ్వగా.. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో చేయూత నిధులు పడని లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీట్‌పై ఈరోజైనా చర్చించండి

## విద్యార్థుల్లో విశ్వాసం కలిగించాలి

## ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. నీట్ వ్యవహారంపై లోక్‌సభలో బుధవారం చర్చ జరిగేలా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా నీట్ అంశంపై చర్చకు ప్రధాని మోదీ నాయకత్వం వహిస్తే సముచితంగా ఉంటుందని విశ్వసిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. జూన్ 28న నీట్ వ్యవహారంపై పార్లమెంటు ఉభయ సభల్లో చర్చించాలని విపక్షాలు కోరగా.. అందుకు నిరాకరించారన్నారు. సోమవారం కూడా ఇదే అంశంపై మళ్లీ చర్చకు అడిగిన విషయాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తు చేశారు. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తామని స్పీకర్ విపక్షాలకు హామీ ఇచ్చారని లేఖలో పేర్కొన్నారు. నీట్ ఆశావహుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్.. ఈ వ్యవహారంపై నిర్మాణాత్మకంగా అడుగులు వేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నీట్ పరీక్షపై తక్షణమే దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఇది మన ఉన్నత విద్యా వ్యవస్థలో కుళ్లును బహిర్గతం చేసిందన్నారు. గత ఏడేళ్లలో 70కి పైగా పేపర్ లీకేజీలు జరిగాయని, వీటితో 2కోట్ల మంది విద్యార్థులపై ప్రభావం పడిందని పేర్కొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ డిఎంహెచ్ ఓ సత్యవతి



**దేవనకొండ, జూలై 02 (పీపుల్స్ మోటివేషన్):-**

ఈరోజు దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆసా డే మీటింగ్ సందర్భంగా ఆదోని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సత్యవతి హాజరై ఆశాలకు ఏఎన్ఎం లకు ఎం ఎల్ హెచ్ పి లకు వారికి నిర్దేశించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అదేవిధంగా సీజనల్ వ్యాధులు అయినటువంటి డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా మెదడు వాపు ఫైలేరియావ్యాధులు గూర్చి పి ఎస్ సి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది ఇందులో భాగంగా జిల్లా మలేరియా అధికారి నూకరాజు పిసి సిబ్బందిని ఉద్దేశించి జూలై మాసంలో వర్షాకాలం ఎక్కువగా ఉంటుందని దాని ప్రభావం వలన వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని కాబట్టి ఎప్పటికప్పుడు ఆశాలు ఇంటింటికి తిరిగి దోమకు సంబంధించిన లార్వాలను సర్వే చేయాలని వారు సూచనలు సలహాలు ఇచ్చినారు అదేవిధంగా మండలంలో డెంగ్యూ మలేరియా కేసులు నమోదు కావడంతో చాలా జాగ్రత్తగా ఉండాలని ఇవి ఎక్కువగా వ్యాపించకుండాచూసుకోవాలనిచూడాలని ఆయన కోరారు. మండలంలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు స్థానిక సభ్యులు సాయిబాబా దగ్గరవాటిని గ్రామాలలో సర్పంచులు పంచాయతీ సెక్రటరీ ద్వారా సేవ్ చేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఇందులో డాక్టర్లు విజయ్ కుమార్ గారు కళ్యాణ్ గారు సబ్ యూనిట్ అధికారి సాయిబాబా సూపర్వైజర్లు భాగ్యలక్ష్మి రంగస్వామి జయలక్ష్మి హనుమంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నెట్- నీట్ పేపర్ లీకేజి ఘటన పైన సరైన న్యాయ విచారణ జరిపించాలి

## ఎన్టీఏ సంస్థను రద్దు చేయాలి





**దేవనకొండ, జూలై 02 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు యువజన సంఘాలు ఆధ్వర్యంలో జూలై 4 న దేశవ్యాపితంగా కేజీ టు పీజీ విద్యాసంస్థలు బంద్ విజయవంతం చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. దేవనకొండ మండలంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ పాఠశాలలు బంద్ విజయవంతం చేయాలని విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నా.. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి.రవితేజ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి, భాస్కర్, మధు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి. కే.శ్రీనివాసులు డివైఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి చిన్న వీరేందర్ నాయుడు, విష్ణువర్ధన్, మల్లికార్జున, రాజు, నాని, పులి రాజు, అశోకు, అచ్యుత్, విద్యార్థి సంఘాల నాయకులు యుజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో ఎన్నారై వ్యాపరవేత్తల స్కామ్

## జైలు శిక్షలు విధించిన స్థానిక కోర్టు

**న్యూయార్క్,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

అమెరికాలో భారత సంతతి వ్యాపారవేత్తలు బిలియన్ డాలర్ల స్కామ్‌కు పాల్పడినట్లు తేలడంతో జైలు శిక్ష విధించారు. ఒకప్పుడు చికాగోలోనే అత్యంత వేగంగా ఎదిగిన స్టార్టప్ మోసాలకు పాల్పడినట్లు ఈసందర్భంగా న్యాయస్థానం పేర్కొంది. ఔట్‌కమ్ హెల్త్ పేరిట రిషి షా, శ్రద్దా అగర్వాల్‌లు ఓ హెల్త్ మీడియా సంస్థను 2006లో ఏర్పాటుచేశారు. ఈ కంపెనీ డాక్టర్ల వద్ద స్ర్కీన్‌లు, టాబ్లెట్లను ఏర్పాటు చేసింది. వీటిల్లో పేషెంట్లను టార్గెట్ చేసుకొని వివిధ కంపెనీల మెడికల్ అడ్వర్టైజింగ్ ప్రకటనలు ప్రసారం చేసేది. ఈ సృజనాత్మక ఆలోచనకు అమెరికాలో మంచి స్పందన లభించింది. దేశవ్యాప్తంగా కంపెనీకి కాంట్రాక్టులు లభించాయి. 2010లో ఆ దేశ టెక్, హెల్త్‌కేర్ ఇన్వెస్ట్‌మెంట్లలో ఉన్నత స్థానానికి చేరింది. దీంతో భారీ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. గోల్డ్‌మన్ సాక్స్, ఆల్ఫాబెట్, జేబీ ప్యాట్రిక్స్ వెంచర్ క్యాపిటల్స్ వంటి సంస్థలు భారీగా ఇన్వెస్ట్‌మెంట్లు చేశాయి. చికాగో కార్పొరేట్ సర్కిల్స్‌లో షా అప్పట్లో ఓ స్టార్ అయిపోయాడు. కానీ, రిషి, శ్రద్ధా, సీఎఫ్‌వో బ్రాడ్ పొర్డ్‌లు కంపెనీ ఆపరేషనల్, ఫైనాన్షియల్ కార్యకలాపాలను పెంచి చూపిస్తున్నట్లు గుర్తించారు. కంపెనీ డెలివరీ చేయగలిగిన స్థాయి కంటే ఎక్కువగా వాణిజ్య ప్రకటనల ఇన్వెంటరీని విక్రయిస్తున్నట్లు తేలింది. ఫార్మా జెయింట్ నోవో నార్డ్‌స్క్, మరికొన్ని కంపెనీలు ఈ అంశాన్ని గుర్తించాయి. మరోవైపు షా విలాసవంతమైన జీవనశైలి ఇన్వెస్టర్లలో అనుమానాలు పెంచింది. అతడు 10 మిలియన్ డాలర్లు వెచ్చించి ఇల్లు కొనుగోలు చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై వాల్‌స్ట్రీట్ జర్నల్ 2017లో కథనం ప్రచురించింది. ఆ తర్వాత గోల్డ్‌మన్ సాక్స్, ఆల్ఫాబెట్ వంటి ఇన్వెస్టర్లు కోర్టులో కేసు ఫైల్ చేశారు. షాపై 2023 ఏప్రిల్‌లో డజను కౌంట్స్‌కుపైగా మనీ లాండరింగ్ కేసు నమోదైంది. మిగిలిన ఇద్దరిని కూడా దీనిలో భాగస్వాములను చేశారు. ఈ కేసు విచారణ జరిపిన న్యాయస్థానం జూన్ 26 నుంచి షాకు ఏడేళ్ల ఆరు నెలలు, జూన్ 30 నుంచి శ్రద్ధాకు మూడేళ్ల హాఫ్‌వే హౌస్‌లో ఉండేలా, పోర్డ్‌కి రెండేళ్ల మూడు నెలల జైలు శిక్ష విధించింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# దేశవ్యాప్తంగా జూలై 4వ తేదీన విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి





**ఏఐఎస్ఎఫ్ పిడిఎస్‌యు ఎన్ఎస్‌యుఐ**

**గుంతకల్, జులై 02 (పీపుల్స్ మోటివేషన్):-**

నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని లీకులకు కారణమైన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నీట్ పరీక్షను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలిని తెలిపారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలోని వీటి పక్కిరప్ప భవన్ నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శి వినోద్ వెంకట్ నాయక్ పి డి ఎస్ యు నియోజకవర్గ కార్యదర్శి రంగస్వామి ఎన్ఎస్యుఐ నియోజకవర్గ అధ్యక్షులు అక్షయ్ ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శి శివమణి అఖిల్ కుమార్ ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్యాంసుందర్ శిక్షావలి రాకేష్ రఫీ ఎన్ ఎస్ యు ఐ నాయకులు అశోక్ సాయి అష్రాఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పోరిక బలరాం నాయక్‌ని టిపిసిసి ప్రెసిడెంట్‌గా నియమించాలి





**ఆదివాసి గిరిజన సంఘాలు కాంగ్రెస్ అధిష్టానానికి పిలుపు**

**హనంకొండ, జులై 02 (పీపుల్స్ మోటివేషన్):-**

మంగళవారం రోజు హనంకొండ నక్కల గుట్టలోని హరిత కాకతీయ హొటల్లో ఆదివాసి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో గిరిజన ఐక్య సంఘాల ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. సమావేశాని ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు బానోత్ నవీన్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తుడుందెబ్బ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సిద్ధబోయిన లక్ష్మీనారాయణ,మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి బాదావత్ రాజు, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సమ్మయ్య రాథోడ్, బిఎస్పీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కన్నం సునీల్, పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కేంద్ర సహాయ మంత్రిగా కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా, అనునిత్యం కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వ్యక్తిగా, అందర్నీ అన్ని కులాలను కలుపుకొని పోయే వివాదరహితుడుగా అనుభవం కలిగిన వ్యక్తిగా, మొన్న జరిగిన ఎంపీ ఎన్నికల్లో మూడున్నర లక్షల అత్యధిక భారీ మెజార్టీతో విజయం సాధించి ఆదివాసి గిరిజనుల ఆదరాభిమానాలు పొందిన నాయకుడు బలరాం నాయక్, సామాజికంగా అన్ని వర్గాల కోసం పనిచేసే వ్యక్తిత్వం కల వ్యక్తి కావున బలరాం నాయక్ ని టీపీసీసీ ప్రెసిడెంట్ చేయాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ని అలాగే సోనియా గాంధీ ని జాతీయ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని,ఏఐసీసీ ఇన్చార్జ్ దీప్దాస్ మున్సి, రాష్ట్ర మంత్రివర్గాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అందర్నీ సవినయంగా విన్నవిస్తున్నాం. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఎస్టీ తెగలలో ఎవ్వరికి ఈ పదవి దక్కలేదు. ఏఐసీసీ, టీపీసీసీ స్థాయిలో బలరాం నాయక్ గారికి అధిష్టానం పెద్దలతో సత్సంబంధాలు ఉన్న కారణంగా టీపీసీసీ ప్రెసిడెంట్ గా నియమించాలని కోరడం జరిగింది. గతంలో స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రావడానికి గిరిజన ఆదివాసి తెగలే కారణమని వారి అండ దండలతోనే ఈ ప్రభుత్వం ఎన్నుకోవడం జరిగిందని పలుమార్లు ప్రకటించిన విషయం మనందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో మా ఎంపీ పోరిక బలరాం నాయక్ కి టీపీసీసీ ప్రెసిడెంట్ గా ఎన్నుకోవాలని జాతీయ, రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానానికి, గిరిజన ఐక్య సంఘాల ఆధ్వర్యంలో మా విజ్ఞప్తి. ఈ సమావేశంలో తెలుగు యూనివర్సిటీ విద్యార్థి ప్రొఫెసర్ బాబురావు, ప్రొఫెసర్ సమూలాల్ నాయక్, ఐఓసీఎల్ రిటైర్డ్ ఎంప్లాయ్ నందా నాయక్, ఎన్ఐటి రిటైర్డ్ ఎంప్లాయ్ సామల నాయక్, ప్రొఫెసర్ బూర ముత్యలింగం, లంబాడ లైవ్ ఐక్యవేదిక డిస్టిక్ అధ్యక్షులు లావుడియా రాజు నాయక్, భూక్య మోహన్ మాజీ జెడ్పిటిసి వీరమ్మ, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షురాలు జయ బాయ్, మహిళా ఉద్యోగుల సంఘం జిల్లా నాయకురాలు మహిళా ఉద్యోగుల సంఘం జిల్లా నాయకురాలు అర్పిత, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు మేడా రంజిత్ కుమార్, రాజ్ కుమార్, కూడా కిషన్ నాయక్ బంగారు నాయక్, సుధాకర్ నాయక్ ఉషణ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అమ్మకు వందనం





**నంద్యాల, జులై 02 (పీపుల్స్ మోటివేషన్):-**

మంగళవారం నంద్యాల పట్టణంలోని క్రాంతి నగర్ లో వెలిసిన కలియుగ అన్నపూర్ణేశ్వరుడు శ్రీ శ్రీ కాశిరెడ్డి నాయన గారి ఆశ్రమం నందు అమ్మకు వందనం పేరుతో అమ్మను గౌరవించుకోవాలని అమ్మను ప్రేమించాల నేటువంటి ఆలోచనతో మరియు పర్యావరణాన్ని రక్షించుకునే దిశలో మన భారతదేశ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ మొక్కలు నాటే కార్యక్రమానికి వారు పిలుపు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా నంద్యాల పట్టణంలోని శ్రీ శ్రీ కాశిరెడ్డి నాయన గారి ఆశ్రమంలో నంద్యాల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ ఆధునిక ప్రపంచంలో పిల్లలు తల్లిదండ్రులను కొంతమంది వదిలేస్తే, మరి కొంతమంది రోడ్లమీద వదిలేసి తల్లిదండ్రుల మీద గౌరవం లేకుండా వారి మీద కనీస సానుభూతి లేకుండా ప్రవర్తిస్తున్న తరుణంలో నరేంద్ర మోడీ గారు ఇటువంటి కార్య క్రమాన్ని తీసుకోవడం ఎంతో ఆనందదాయకమైన విషయమని మరియువృక్ష సంపద దేశానికి ఎంతో అవ సరం అని వారు తెలియజేశారు కాబట్టి నంద్యాల పట్టణం లోని ప్రతి ఒక్కరు కూడా తల్లి కోసం ఒక మొక్క నాటి వారి యొక్క ప్రేమను గౌరవాన్ని తల్లిదండ్రుల పట్ల చూపిం చాలని తల్లిదండ్రులకు మించిన దైవం లేదని వారు ఈ కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి, చింత వెలగా, నేరేడు మరియు రావి చెట్ల మొక్క లు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు కార్యకర్తలు చింత నాగేశ్వరరావు వైవి రమణ, పి.వి. సుబ్బారెడ్డి, నాగరాజు, రమణారెడ్డి పాల్గొన్నారు.

## 4నవిద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి..ఏఐఎస్ఎఫ్‌బీ ఏఐవైఎఫ్



**బేతంచర్ల, జూలై 02 (పీపుల్స్ మోటివేషన్):-**

దేశవ్యాప్తంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 4 నా నిర్వహించే దేశవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పిలుపునిచ్చారు బేతంచెర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ విద్యావ్యవస్థను పూర్తిగా బ్రష్టు పట్టించి వ్యాపార సరుకుగా మార్చి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందరిని ద్రాక్షగా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.వృత్తి విద్యా కోర్సులైన న్యాయవిద్య,వైద్యవిద్య వ్యవస్థలను సర్వ నాశనం చేసి నాణ్యత ప్రమాణాలు లేకుండా చేస్తున్నాయని గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలంటే లక్షల రూపాయలు వెచ్చించాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు మరోవైపు దేశవ్యాప్తంగా కుదిపేస్తున్న నీట్ పరీక్షను కేంద్ర ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని, లీకులకు కారణమైన ఎన్ టి ఏ సంస్థను రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం నీట్ పరీక్షలు రద్దు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్ భాస్కర్ లతోపాటుగా ముఖ్య నాయకులు మనోహర్, ఇస్సాకు, మధు కృష్ణ, సాయి, వెంకట సుభాష్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.


## తహసిల్దార్ ఆదేశాలతో కర్నూల్‌లో పెన్షన్ పంపిణీ చేసిన వి ఆర్ ఓ ఆనంద్



**దేవనకొండ, జూలై 02 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం కూటమి ప్రభుత్వం ఏర్పడి పెంచిన పెన్షన్లను ప్రభుత్వం సచివాలయ సిబ్బంది రెవెన్యూ,పంచాయతీ, ఎ ఏన్ యం,అంగన్వాడి అధికారులతో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని రెండు రోజులుగా పంపిణీ చేయడం జరిగింది.ఇంటి వద్దకే పెన్షన్ల కార్యక్రమాన్ని విజయవంతంగా చేయగా ఇందులో భాగంగా అనారోగ్య కారణాల చేత సుదూర ప్రాంతాలలో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న వారికి సైతం ఆయా శాఖల అధికారులు పెన్షన్ల పంపిణీని చేపట్టారు.ఇందులో భాగంగానే మండలం లోని కొత్తపేట గ్రామానికీ చెందిన మహేశ్వరి అనే పెన్షన్ దారురాలు పూర్తి అంగవైకల్యంతో ఉండి ఆపై అనారోగ్య కారణంగా కర్నూల్ లో చికిత్స పొందుతున్న ప్రాంతానికే సంబంధిత రెవెన్యూ అధికారి ఆనంద్ కుమార్ ను పెన్షన్ కర్నూల్ కు వెళ్లి పంపిణి చేయాలని మండల తహసీల్దార్ ఈశ్వరయ్య శెట్టి ఆదేశించడం తో మంగళవారం వి ఆర్ ఓ పెన్షన్ దారురాలు వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణి చేశారు విధి నిర్వహణ పట్ల అంకితభావం తో పనిచేసినప్పుడే ప్రజలకు చేరువై మంచి పేరు వస్తుందన్నారు.సేవా దృకపదం కలిగి ఉండాలనీ ప్రతి అధికారి మానవ దృక్పథం కలిగి ఉండాలన్నారు.

## మరణించిన రైతు కుటుంబానికి (5లక్షల)భీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు, జులై 02 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన రైతు నాగరాజు అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించడం జరిగింది. మంగళవారం నాగరాజు భార్య ఈశ్వరమ్మ పేరుపై ఎమ్మెల్యే మేఘా రెడ్డి 5,00,000/-(అయిదు లక్షలు రూపాయల) రైతు భీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు,రామన్ గౌడ్,తోమాలపల్లి రాము,రామకృష్ణ,తిరుపయ్య ,వనపర్తి సోషల్ మీడియా కన్వీనర్ పోగు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । జులై । 03 । 2024


## సమస్యలను పరిష్కరించండి పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం



**దేవనకొండ, జూలై 02 (పీపుల్స్ మోటివేషన్):-**

మంగళవారం కుంకనూరు గ్రామంలో బిసి, ఎస్సీ కాలనీలో కొన్ని సమస్యలు త్రాగునీరు లేవు త్రాగునీళ్ళు రావడానికి పైప్లైన్ ఉన్న వీటికి త్రాగునీళ్ల కనెక్షన్ ఇవ్వలేదు ఊర్లో చాలా చోట్ల డ్రైనేజీ కాలువలు లేవు వర్షపు నీరు వెళ్లడానికి ఉన్న కాలువలు కూడా లేవు వర్షపు నీరు ఇంటి ఇంటికి ఖాళీ స్థలాల్లో నిలువ ఉండడం వలన పిల్లలకు మలేరియా డెంగు తదితర జబ్బులు వస్తున్నాయి గ్రామంలో సిసి రోడ్స్ కూడా లేవు వాటిని వెంటనే పరిష్కరించండి అని కుంకనూరు పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని జనసేన కార్యకర్తలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎం రామ లక్ష్మణ, వి రామాంజనేయులు, బి రాజు, ఎం హరీష్, ఎం లింగమూర్తి, బి ఉరుకుందు, బి వీరేష్, సోమశేఖర్, ఎం రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్ ప్రజావాణి లో ప్రజల నుంచి స్వయంగా దరఖాస్తులను స్వీకరిస్తున్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**శ్రీరంగాపూర్ /వనపర్తి, జులై 02 (పీపుల్స్ మోటివేషన్):-**



హైదరాబాద్ ప్రజాభవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో స్వయంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వారితోపాటు శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు బి.రాములు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హొమియోపతి పితామహుడు శామ్యూల్ హానిమన్ గారి సేవలు చిరస్మరణీయం

### సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి

**డోన్, జులై 02 (పీపుల్స్ మోటివేషన్):-**



జులై 2న హొమియోపతి పితామహుడు శామ్యూల్ హానిమన్ వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యం హొమియోపతి పితామహుడు శామ్యూల్ హానిమన్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళులు అర్పించారు.వారిని స్మరించు కున్నారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు. హొమియోపతి పితామహుడు శామ్యూల్ హానిమన్ గారు 10-4-1755 న జన్మించారు. ఈయన జర్మనీకి చెందిన వైద్యుడు.వైద్య చరిత్రలో ప్రత్యామ్నాయ వైద్యమైన హొమియో విధానాన్ని ప్రపంచానికి పరిచయం చేశాడు. అమూల్యమైన హొమియో వైద్య విధానాన్ని భవిష్యత్ తరాలకు అందించడం కోసం తమ శరీరాలనే ప్రయోగశాలలుగా చేసుకొని మందులను తమపైనే ప్రయోగించుకొని రుజువుపరచి గ్రంథస్తం చేసిన డాక్టర్ హానిమన్, ఆయన శిష్యులను మానవజాతి ఎన్నటికీ మరువదు. డాక్టర్ హానిమన్ తన 88 వ ఏట 1843 జులై 2 వ తేదీన తుదిశ్వాస వదిలారు. సమాజానికి సేవలు అందించిన మహనీయులను అనుక్షణం స్మరించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

## విజయవాడ చేరుకున్న మాజీ సిఎం జగన్

**విజయవాడ,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి తాడేపల్లి నివాసానికి తిరిగి వచ్చారు. మధ్యాహ్నం సమయంలో విజయవాడ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. వెల్లంపల్లి శ్రీనివాసరావు, దేవినేని అవినాష్ లతో పాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు ఎయిర్ పోర్టుకు వచ్చారు. వారంతా సీఎం సీఎం అనే నినాదాలు చేశారు. జగన్ వారినందర్నీ పలకరిస్తూ వెళ్లారు. కొంత మంది కార్యకర్తల దగ్గరకు వెళ్లి మాట్లాడే ప్రయత్నం చేశారు. ఎయిర్ పోర్టు నుంచి నేరుగా తాడేపల్లి నివాసానికి వెళ్లారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసే వరకూ తాడేపల్లి నివాసంలో ఉన్నారు.

# ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మీ ఐక్య సంఘం సుస్థిరాభివృద్ధికి చిరునామా











### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, జూలై 02 పీపుల్స్ మోటివేషన్):-**

ఓర్వకల్లు మండలంలోని ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మీ ఐక్య సంఘం సుస్థిరాభివృద్ధికి చిరునామా అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం ఓర్వకల్లు మండలంలోని బాలభారతి పాఠశాల మైదానంలో ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మీ ఐక్య సంఘం రజతోత్సవ మహాసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంట్లో ఎవరైనా మగవాళ్ళు చదువుకుంటే ఆ కుటుంబం పైకి వస్తుంది అదే ఒక మహిళ చదువుకుంటే ఆ ఇల్లే కాదు సమాజంలో ఉన్న వాళ్ళందరూ పైకి వస్తారనే విషయాన్ని ఇక్కడున్న పొదుపు లక్ష్మీ ఐక్య సంఘం మహిళలు చేసి చూపించారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. 1995 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో స్వయం సహాయక సంఘాల గురించి ఒక ముఖ్యమైన ప్రశ్న ఉండేదని దాని జవాబు ఓర్వకల్లు మండలముగా మేము గుర్తుపెట్టుకునే వాళ్ళమని కలెక్టర్ తెలిపారు. దాదాపు 30 సంవత్సరాలు పాటు కేవలం ఒక మండలానికో ఒక జిల్లాకో, ఒక రాష్ట్రానికో, ఇండియా దేశానికే కాకుండా దేశ దేశాలకు కూడా ఒక మోడల్ గా నిలిచినటువంటి మీకందరికీ ఒక హాట్సాఫ్ అన్నారు.. పేదరిక నిర్మూలన అన్నది ఇప్పటికీ, ఎప్పటికీ చాలా కష్టమైన పని అని, ఒకరికి ఆర్థికంగా సాయం చేయొచ్చు, చదువుపరంగా సాయం చేయొచ్చు కానీ వాళ్లని స్వంత కాళ్ళ మీద వాళ్ళు నిలబడి వాళ్లంతకి వాళ్ళు ఇతరుల మీద ఆధారపడకుండా జీవించేటువంటి పేదరికం నుంచి బయట తీసుకురావడం అన్నది అత్యంత కష్టమైనటువంటి పని అయినప్పటికీ మహిళలు ఇక్కడ మొదలుపెట్టిన ఉద్యమం ద్వారా ఇతరుల మీద ఆధారపడకుండా స్వంత కాళ్ళ మీద జీవించి పేదరికం నుండి బయటకు రావచ్చు అనే విషయాన్ని మొత్తం ప్రపంచానికే ఇక్కడున్న మహిళలు తెలియచెప్పారన్నారు. కాబట్టి మీరందరూ ఈరోజు విజయవంతమైన మహిళలు, గ్రూప్ లుగా ఉన్నారన్నారు. 1995 సంవత్సరంలో రోజుకొక రూపాయి పొదుపు చేస్తే, భవిష్యత్తు లో ఆ పొదుపు అన్నది ఎక్కడికో వెళ్తుందనే విషయాన్ని మాకు చెప్పే వాళ్ళన్నారు. ఇప్పుడు ప్రతి గ్రూపులో ప్రతి మెంబర్ నెలకు దాదాపు 1000 రూపాయలు పొదుపు చేస్తూ ఉన్నారంటే ఆటోమేటిక్ గా మీరందరూ పేదరికం నుంచి బయటకు వచ్చినట్టే మీ కుటుంబాలన్నీ స్వశక్తిగా నిలబడుతున్నట్లే అన్నారు. ఓర్వకల్లు మండలం పొదుపు ఐక్య సంఘంకి సంబంధించి ఇచ్చిన ప్రజెంటేషన్లో ఒక ప్రభుత్వం ఏం చేయగలదో లేదంటే ఒక ప్రభుత్వం నుండి ప్రజలు ఏం ఆశిస్తారో అవన్నీ కూడా మీ ఐక్య సంఘం వాళ్ళు చేసి చూపించారన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి 10 లక్షల రూపాయలు డొనేట్ చేసినట్టు ఉండడంతో పాటు కోవిడ్ సమయంలో చేసిన ప్రజాసేవ గాని లేదంటే 2009 సంవత్సరంలో వరదలు వచ్చిన సమయంలో డొనేట్ చేసిన 10 లక్షల రూపాయలు గాని ఈ విధంగా మీరు మీ స్వంత కాళ్ళ మీద మీరు నిలబడడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం, ఎన్జిఓ చారిటీ లు ఏ విధంగా ఐతే ప్రజాసేవ కోసం పని చేస్తున్నాయో అదే విధంగా మీరు కూడా ప్రజాసేవ చేసి ఇతరులకు సహాయం చేసే స్టేజ్ కి వచ్చారంటే ఈ 30 సంవత్సరాల్లో ఇక్కడున్నటు వంటి మహిళలు ఈ సక్సెస్ కి కారణమన్నారు. 15 లేదంటే 20 రూపాయలకు పనిచేసి రోజుల నుండి ఈరోజు ఈ స్థితికి చేరుకున్నారంటే ఇది మహిళల నిరంతర కృషి అన్నారు. మరొకసారి ఇక్కడున్న మహిళలందరికీ కలెక్టర్ అభినందనలు తెలియచేశారు.. అంతే కాకుండా మీరు ఇక్కడ ఒక సంస్థను ఏర్పాటు చేసుకొని, ఒక సిస్టంను ఎస్టాబ్లిష్ చేసుకొని, సొంతంగా ఇక్కడ స్కూల్ కట్టుకోవడం మీ పిల్లలను ఇక్కడే మీరు చదివించుకోవడం, వాళ్ళని ఉద్యోగులుగా పంపించడం మరల వారి నుండి సొసైటీ కి ఉపయోగపడే విధంగా చేసుకోవడమనేది సుస్థిరాభివృద్ధికి చిరునామాగా ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మీ ఐక్య సంఘం ని తీసుకోవచునన్నారు. మహిళలందరూ కూడా ఈ విజయాన్ని ఇలాగే కంటిన్యూ చేయాలని, మీరందరూ మరింత పైకి ఎదిగి మీ చుట్టుపక్కలందరికి కూడా సాయం చేయాలన్నారు. ఓర్వకల్లు మండలం పొదుపు ఐక్య సంఘంకి సంబంధించి ఇచ్చిన ప్రజెంటేషన్ లో 2030 నాటికి పేదరికం అనేది లేకుండా ఉన్నటువంటి మండలంగా తయారు చేస్తామనే ప్రతిజ్ఞ మీరు చేసుకున్నారని, ఖచ్చితంగా మీరందరూ అనుకున్న లక్ష్యానికి చేరుతారని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఎప్పుడు ఎటువంటి సహాయం కావాలన్నా తన దృష్టికి తీసుకుని వస్తే ఖచ్చితంగా వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు.. పాణ్యం ఎంఎల్ఏ గౌరు చరిత మాట్లాడుతూ 1995 వ సంవత్సరంలో డ్వాక్రా సంఘాలలో పొదుపు ఉద్యమం మొదలు పెట్టిందే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారన్నారు. అది కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఓర్వకల్లు మండలం ఉండడం ఇప్పుడు ఓర్వకల్లు మండలం ఇంతకీ ఇంతింతై పెరిగి ఈరోజు ఈ స్టేజ్ లో ఉన్నారంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా ఆరోజులలో రోజుకు ఒక్క రూపాయి పొదుపు చేయండి నెలకు 30 రూపాయలు పొదుపు చేస్తే చాలు అనే రోజుల నుండి ఇప్పుడు ప్రతి ఒక్కరూ 1000 రూపాయలు పొదుపు చేసుకుంటున్నామన్న విషయాన్ని గ్రామ గ్రామాన తిరిగిన సమయంలో చెబుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.మీ కుటుంబంలో పిల్లలను బాగా చదివించుకోవడమే కాక, ఆర్థికంగా చాలా బాగా పైకి వచ్చారని, ఈరోజు మీరు అంతర్జాతీయ స్థాయికి వెళ్లడం అంటే ఓర్వకల్లు మండలం చాలా గర్వించదగ్గ విషయమని దీని వెనక ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మీ ఐక్య సంఘం అధ్యక్షురాలు విజయభారతి గారి కృషి ఎంతో ఉందన్నారు. ఆ రోజులలో పొదుపులో చేరడానికి ఎవ్వరూ ముందుకు రాని సమయంలో మహిళలందర్ని చైతన్యం పరిచి పొదుపులో చేరండి మీ జీవితాలు బాగుపడతాయని గ్రూపులో చేర్చుకోవడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. అంతే కాకుండా మన దేశంలో ఉన్న ఇతర రాష్ట్రాలకి వెళ్లి మహిళలు సీఆర్పీలుగా పనిచేసి ఒక్కొక్కరు లక్ష రూపాయల వరకు సంపాదించుకున్న రోజులు కూడా ఉన్నాయన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకోని వస్తున్నారన్నారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి హామీ ఇవ్వడం జరిగిందని, రానున్న రోజులలో మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి రాబోతుందని అంతేకాకుండా ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు కూడా ఇవ్వబోతున్నారన్నారు. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వరకు ఉన్న వాళ్లకు అందరికీ నెలకు 1500 అంటే సంవత్సరానికి 18,000 రూపాయలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. పొదుపు ఉద్యమం ద్వారా అంచలు అంచలుగా ఎదిగారని, ఇదే విధంగా ఇంకా ముందుకెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. మహిళలు అనుకుంటే సాధించగలిగేదంటూ ఏదీ లేదని మహిళల్లో పట్టుదల, ఓర్పు చాలా ఎక్కువ ఏదైనా చేయాలనుకుంటే తప్పకుండా దాన్ని సాధించేంతవరకు వదలరన్నారు. ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మీ ఐక్య సంఘం వారు బాలభారతి స్కూల్ కట్టడం చాలా అభినందించదగ్గ విషయమని, ఇది కార్పొరేట్ స్కూల్ కు దీటుగా ఉందన్నారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన అనంతరం ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మీ ఐక్య సంఘ%శీ% అధ్యక్షురాలు విజయ భారతి 30 ఏళు ్లగా పొదుపు గ్రూపుల్లో సాధించిన ప్రగతి గురించి వివరించారు.. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సలీం భాష, ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మీ ఐక్య సంఘం అధ్యక్షురాలు విజయభారతి, ఓర్వకల్లు మండల పొదుపు లక్ష్మీ ఐక్య సంఘ%శీ% సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# జులై 4వ తేదీన దేశవ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు జరిగే విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి





**నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి**

**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి**

**నీట్ పేపర్ లీకేజీ ఘటన జరిగిన ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమైన చర్య**

**కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎన్టీఏ సంస్థను వెంటనే రద్దు చేయాలి**

**నంద్యాల, జులై 02 (పీపుల్స్ మోటివేషన్):-**

నీట్ పరీక్షను రద్దు చేసి మరల నీటి పరీక్షను నిర్వహించాలని అలాగే నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ కి కారణమైన వారిపై న్యాయ విచారణ చేపించాలని డిమాండ్ చేస్తూ జూలై 4వ తేదీన జరిగే దేశవ్యాప్త విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ నంద్యాల జిల్లా కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ నీట్ పరీక్షను నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని మండిపడ్డారు దేశవ్యాప్తంగా 67 మందికి మొదటి ర్యాంకులు రావడం వలన విద్యార్థులు గందరగోళం లో ఉన్నారని ఈ ర్యాంకుల పైన న్యాయ విచారణ జరిపించి విద్యార్థులకు న్యాయం చేయాలని దీనికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు నీట్ పరీక్ష పేపర్ను దుండగులు 30 లక్షలకు అమ్ముకొని ఎగ్జామ్ ముందు రోజే పేపర్ లీక్ చేసి సామాన్య విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు కష్టపడి కోచింగ్ సెంటర్లలో లక్షల రుపాయలు వెచ్చించి కోచింగ్ తీసుకుంటే నీట్ పేపర్ ను ఎన్టీఏ సంస్థ 30 లక్షలకు అమ్ముకోవడం విద్యార్థులను నట్టేట మోసం చేసినట్టే అని తెలిపారు కేంద్ర ప్రభుత్వం వెంటనే ఎన్ టి ఏ సంస్థను తక్షణమే రద్దు చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం నీట్ ఎగ్జాం రాసిన 40 లక్షల మంది విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం ఇంత జరుగుతున్న కూడా కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం దీనిపై స్పందించకపోవడం సిగ్గుచేటు చర్యని మేం భావిస్తా ఉన్నాం ప్రధానమంత్రి గారికి రామ మందిరం పై ఉన్న శ్రద్ధ నీట్ విద్యార్థుల సమస్యపై లేదని మోడీ గారు తన తీరు మార్చుకోవాలని తెలుపుతున్నాం దీనికి బాధ్యులైన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను వెంటనే మంత్రివర్గం నుంచి భర్త చేయాలని పీ డీ ఎస్ యూ కోరుతున్నాం.

# గతమంతా కుంభకోణాలు..అవినీతిమయం

**దేశాన్ని దివాళా తీయించిన కాంగ్రెస్ పాలన**

**దశాబ్దాలుగా బుజ్జగింపు రాజకీయాలు సాగించారు**

**ఈ పదేళ్లలో దేశం అన్నిరంగాల్లో దూసుకు పోతోంది**

**రఓణరంగం ఆధునీకతను సంతరించుకుంది**

**కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశాం**

**వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం**

**ఎపి సహా అనేక రాష్ట్రాల్లో ఎన్‌డిఎ పాలన ఏర్పడింది**

**రాహుల్‌గాంధీవి పిల్ల చేష్టలు..హిందువులను అవమానించారు**


**ఈ దేశం రాహుల్‌ను ఎప్పటికీ క్షమించదు**

**రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధానిమోడీ**

**మోడీ ప్రసంగిస్తుండగా మణిపూర్ అంటూ నినాదాల హోరు**

**న్యూఢిల్లీ,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ పాలనలో కుంభకోణాలు, అవినీతి చర్యలు, దేశం పట్ల నిర్లక్ష్యం కారణంగా దేశం దివాళ తీసిందితప్ప మరోటి కానరాదని ప్రధాని మోడీ తూర్పారా బట్టారు. దేశంలో గతమంతా మిథ్య అని, ఈ పదేళ్లలోనే దేశం అన్ని రంగాల్లో దూసుకుని పోతోందని అన్నారు. దేశంలో కొన్ని దశాబ్దాల పాటు బుజ్జగింపు రాజకీయాలు కొనసాగాయి. దాంతో దేశం తీవ్రంగా నష్టపోయింది. 2014లో దేశం నిరాశ, నిస్పృహలో కూరుకుపోయింది. ప్రజలంతా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయారు. ఆ సమయంలో ప్రతి సామాన్యుడి నోట ఒకటే మాట వినబడేది.. 'ఈ దేశంలో మార్పు రాదా?' అని..! అప్పుడు ఏ పేపర్ చూసినా కుంభకోణాల వార్తలే కన్పించేవి. గత ప్రభుత్వాల పాలనలో రూపాయిలో యాభై పైసలు అవినీతి జరిగేది. గతంలో గ్యాస్ కనెక్షన్ల కోసం ఎంపీల చుట్టూ తిరగాల్సిన పని ఉండేది. రేషన్ బియ్యం దొరకడం కష్టంగా ఉండేది. వీటన్నిటితో ప్రజలు విసుగెత్తిపోయారు. మమ్మల్ని ఎన్నుకున్న తర్వాతే మార్పు మొదలైంది. ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగిందని ప్రధాని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలంతా పరిపక్వతతో తీర్పునిచ్చారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వరుసగా మూడోసారి తాము అధికారంలోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని కాంగ్రెస్‌కు పరోక్షంగా చురకలంటిం చారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మంగళవారం లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా విపక్షాలపై విరుచుకుపడ్డారు. అయితే మోడీ ప్రసంగిస్తున్నంత సేపు విపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ ఆటంకపరిచే యత్నాలు కొనసాగించారు. ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా విపక్షాలు ఆందోళనకు దిగాయి. నీట్ పేపర్ లీకేజ్, మణిపుర్ అంశాలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ గట్టిగట్టిగా నినాదాలు చేశాయి. దీంతో స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకోవడం సబబు కాదన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తీవ్ర



స్వరంతో హెచ్చరించారు. సభను తప్పుదోవ పట్టించొద్దని అన్నారు. అయినప్పటికీ వారు వినిపించుకోలేదు. ప్రధాని మాట్లాడుతున్నంత సేపు 'మణిపుర్.. మణిపుర్' అంటూ నినాదాలు చేశారు. వారి నిరసన మధ్యే ప్రధాని ప్రసంగాన్ని కొనసాగించారు. అయినా మోడీ వారి నిరసనలు లెక్క చేయకుండా తాను చెప్పదల్చుకున్నది చెప్పారు. ఈ క్రమంలో విపక్ష నేత రాహుల్, అఖిలేశ్ యాదవ్‌లు చిద్విలాసంగా కనిపించారు. ప్రధాని తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఎన్ని అబద్దాలు చెప్పినా లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని.. వారి బాధను అర్థం చేసుకోగలనని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు మరోసారి తీర్పునిచ్చారు. వరుసగా మూడుసార్లు ఆ పార్టీ 100 మార్క్ దాటలేదు. ఇన్నిసార్లు ఓడినా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో ప్రతిపక్ష నేతలకు అర్థం కావట్లేదు. 99 సీట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు మిఠాయిలు పంచుకుంటున్నారు. కాంగ్రెస్‌కు వందకు 99 సీట్లు రాలేదు. 543లో 99 వచ్చాయి. వారి స్ట్రయిక్ రేట్ 26శాతం మాత్రమే. ప్రజా తీర్పును వారు ఇకనైనా గౌరవించాలని మోదీ హితవు పలికారు. వికసిత్ భారత్ లక్ష్యంగా రాష్ట్రపతి మార్గదర్శనం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై పలువురు సభ్యులు అభిప్రాయాలు చెప్పారు. సభ గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే. పదేళ్లలో అవినీతిరహిత పాలన అందించాం. అది చూసే ప్రజలు మరోసారి మాకు అవకాశమిచ్చారు. గత పదేళ్లలో ప్రపంచ దేశాల్లో దేశ ప్రతిష్ఠ మరింత పెరిగింది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. భారత్ ప్రథమ్ అనే మా విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. ఏ కార్యక్రమం చేపట్టినా భారత్ ప్రథమ్ కేంద్రంగానే తీసుకుంటున్నాం. మా పథకాలన్నీ అట్టడుగు వర్గాలకు చేరాలనేదే మా విధానం అని ప్రధాని తెలిపారు. 2014కు ముందు దేశంలోకి ఉగ్రవాదులు చొరబడి దేశంలో ఎక్కడపడితే అక్కడ దాడులు చేసేవారు. మేం వచ్చాకే ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాం. సర్జికల్ స్ట్రైక్స్ చేశాం. రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని చిందులేస్తున్న వారు.. జమ్మకశ్మీర్‌లో దాన్ని అమలు చేయలేక.. అంబేడ్కర్‌ను అవమానించారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తొలగించాకే అక్కడ శాంతిభద్రతలు మెరుగయ్యాయి. అక్కడ రాళ్ల దాడులు తగ్గాయి. గతంలో దోషులు చట్టం నుంచి తప్పించుకునేవారు. 2014 తర్వాత దోషుల ఇళ్ల వద్ద కూడా బుల్లెట్ల వర్షం కురిసింది. మేం వచ్చాకే తుప్పుపట్టిన చట్టాలను రద్దు చేశామని మోదీ గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఇటీవల పలు రాష్టాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. లోక్‌సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మా కూటమి క్వీన్ స్వీప్ చేసింది. ఒడిశాలో జగన్నాథుడి ఆశీస్సులతో ప్రభుత్వం ఏర్పాటు చేశాం. అనేక రాష్ట్రాలు భాజపా పాలనను కోరుకుంటున్నాయని మోదీ తెలిపారు. ఇకపోతే ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లక్ష్యంగా తనదైన శైలిలో ఘాటు విమర్శలు చేశారు. రాహుల్ గాంధీ సోమవారం లోక్ సభలో చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై మోదీ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీ చేసిన ఆ వ్యాఖ్యలు దేశ ప్రజలు చాలా ఏళ్ల వరకూ మర్చిపోబోరని.. హిందువులది హింసాత్మక వైఖరి అని రాహుల్ మాట్లాడడం ద్వారా ఆయన సానుభూతి పొందాలని చూస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలపై దేశ ప్రజలు కూడా ఆలోచన చేయాలని మోదీ పిలుపు ఇచ్చారు. హిందువులు ఎంత సంయమనస్కులో ప్రపంచానికి తెలుసన్నారు. ఆనాడు చికాగో సదస్సులో స్వామి వివేకానంద చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ సభలో చిన్నపిల్లల చేష్టలు చూస్తున్నాం. రాహుల్ గాంధీ పిల్ల చేష్టలు చాలాసార్లు బయటపడ్డాయి. ఆయన కన్నుకొడతారు.. ఆలింగనం చేసుకుంటారు. సానుభూతి పొందేందుకు ఆడిన పిల్లాడి డ్రామాలు అందరూ చూశారు. రాహుల్ చెప్పేవి అన్నీ అబద్ధాలు అని తేలిపోయాయి. సభా మర్యాదలను కూడా తగ్గించేలా వారు వ్యవహరించడం చూస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా నిన్న బ్యాంకు ఖాతాల్లో డబ్బులు పడ్డాయేమో అని అందరూ చూసుకున్నారు. ఆ పార్టీ చెప్పే అబద్దాలు కాంగ్రెస్ కు మరింత నష్టం కలిగిస్తాయని అన్నారు. దళిత, ఓబీసీ వ్యతిరేక వైఖరి వల్లే అంబేడ్కర్, నెహ్రూ కేబినెట్ నుంచి వైదొలిగారు. హిందువులది హింసాత్మక వైఖరి అంటారా? ఇదేనా మీ సంస్కారం. హిందువులపై రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలు దేశ ప్రజలు ఎన్నో ఏళ్ల వరకు మర్చిపోరు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంస్కారం ఇదేనా? ఆయన మాటలు క్షమించరానివి. హిందువులపై నిందలు వేయడం ఫ్యాషన్ అయిపోయింది. దీన్ని సహించేది లేదు. హిందువులు అప్రమత్తంగా ఉండాలి. ఈశ్వరుడి రూపం దర్శనం కోసం.. సభలో ప్రదర్శన కోసం కాదు. ఇండి కూటమి నేతలు హిందూ ఉగ్రవాదం అంటూ ప్రచారం చేస్తున్నారు' అని మోదీ మాట్లాడారు. రాష్ట్రపతి ప్రసంగంలో వికసిత్ భారత్ లక్ష్యాల గురించి మోడీ వివరించారు. పదేళ్లలో 25 కోట్ల మంది పేదలు పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు. పదేళ్లలో భారత్ ఖ్యాతి ఎంతో పెరిగిందని మోడీ అన్నారు. నేషన్ ఫస్ట్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. అవినీతి ఏ మాత్రం సహించకుండా పరిపాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు. వికసిత్ భారత్ కోసం ప్రజల ఆశీర్వాదం కోరామని, దేశ ప్రజలు మాపై భరోసా ఉంచారన్నారు. రోణ రంగాన్ని ఆధునీకరిస్తున్నామని అన్నారు. అలాగే అన్నిరంగాల్లో పురోగతిని సాధిస్తున్నామని అన్నారు. అనంతరం రాష్ట్రపతి ప్రసంగానికి లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## నీట్ దోషులను వదిలే ప్రసక్తి లేదు

**లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి**

**న్యూఢిల్లీ,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

నీట్ యూజీ పేపర్ లీక్ అంశం దేశాన్ని కుదిపేస్తోంది. ఈ అంశంపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ స్పందించారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంగళవారం ఆయన మాట్లాడారు. ఆ క్రమంలో పేపర్ లీకేజీ అంశంపై విచారం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీకి కారణమైన వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టబోమని విద్యార్థులకు హామీనిచ్చారు. నీట్ అక్రమాలపై విచారణ జరపాలని విద్యాశాఖ కోరడంతో సీబీఐ రంగంలోకి దిగింది. నీట్ పరీక్షకు సంబంధించి బీహార్ సహా రాజస్థాన్, గుజరాత్‌లో సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. జార్ఖండ్ హజారిబాగ్ ఓయాసిస్ స్కూల్‌లో అక్రమాలకు పాల్పడ్డారని గుర్తించారు. తప్పు చేసిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌ను అరెస్ట్ చేశారు. గుజరాత్ గోధారా స్కూల్‌కు చెందిన ఓనర్ జే జలరాం, జర్నలిస్ట్‌ను అదుపులోకి తీసుకున్నారు. పరీక్షలో సాయం చేస్తామని జలరాం స్కూల్ ఓనర్ అభ్యర్థుల నుంచి రూ.10 లక్షలు డిమాండ్ చేశారని సీబీఐ అధికారులు వివరించారు. నీట్ పరీక్షలో తన కుమారుడు పాస్ అయ్యేందుకు ప్రయాగ్ రాజ్ నైనికి చెందిన డాక్టర్ రూ.4 లక్షలు ఇచ్చారని సీబీఐ అధికారులు గుర్తించారు. కుమారుడితో సహా వైద్యుడు పరారీలో ఉన్నారు.

## కృష్ణా డెల్టాకు నేడు సాగు, తాగు నీరు విడుదల

**జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**ఏలూరు,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా బుధవారం కృష్ణా డెల్టాకు సాగు, తాగు నీరు విడుదల చేస్తామని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా 890 క్యూసెక్కులు, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా 1000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామని ఆయన వెల్లడించారు. మంగళవారం ఏలూరులో మంత్రి నిమ్మల రామానాయుడు విలేకర్లతో మాట్లాడారు. ÷ూజా వరదల కారణంగా గోదావరి నది నుంచి 3 వేల క్యూసెక్కుల నీరు వృథా అవుతుందన్నారు. ఇక పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలను ప్రారంభించిన ఘనత సీఎం నారా చంద్రబాబు నాయుడేకే దక్కుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇదే కృష్ణా, రాయలసీమకు ఆధారంగా మారిందని ఆయన గుర్తు చేశారు. ÷రిళిలవరం ప్రాజెక్ట్‌కు మాజీ సీఎం వైఎస్ జగన్ ఒక శాపమని అభివర్ణించారు. పులిచింతల ప్రాజెక్ట్‌లో 30 నుంచి 35 టీఎంసీల నీరు నిల్వ చేస్తారని.. అయితే ప్రస్తుతం అర టీఎంసీ నీరు మాత్రమే ఆ ప్రాజెక్ట్‌లో నిల్వ ఉందన్నారు. ఈ నిర్లక్ష్యానికి కారణం నాటి సీఎం వైఎస్ జగనేనని మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు.

## లోక్‌సభలో రాహుల్ వ్యాఖ్యలు దారుణం

**కోట్లాదిమంది హిందువులకు అవమానం**

**దేశానికి రాహుల్ క్షమాపణలు చెప్పితీరాలి**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్**




**న్యూఢిల్లీ,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హిందువులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు పెద్ద దుమారమే రేపాయి. ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్రమంత్రులు.. రాహుల్ గాంధీ వెంటనే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తాజాగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై మరో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వానికి జవాబుదారీగా, ప్రజల గొంతుకుగా ఉండే ప్రతిపక్ష నేత.. ఇలాంటి బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదన్నారు..నాడు వాజ్‌పేయి, అద్వానీ, సుష్మా స్వరాజ్ లాంటి దిగ్గజాలు ఈ ప్రతిపక్ష నేత పాత్రను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తే.. నేడు అందుకు విరుద్ధంగా రాహుల్ గాంధీ వ్యవహరించారని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ తన తొలి ప్రసంగంలో బాధ్యతారహిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. లోక్‌సభ వేదికగా రాహుల్ గాంధీ హిందువులపై విద్వేషపూరితమైన వ్యాఖ్యలు చేసి.. ఆయనకు హిందూ సమాజంపై ఉన్న వ్యతిరేకతను మరోసారి తన వ్యాఖ్యల్లో రుజువు చేసుకున్నారన్నారు. ప్రధాని మోదీతో పాటు బీజేపీ పార్టీపై ఉన్న ద్వేషాన్ని రాహుల్ గాంధీ మరోమారు చూపించారన్నారు. హిందువులను అవమానించడం ఇండియా కూటమికి ఇదేం కొత్తకాదని.. గతంలోనూ కాంగ్రెస్, ఆ పార్టీలోని కూటమి సభ్యులు పలుసార్లు హిందూ సమాజంతో పాటు సనాతన ధర్మాన్ని సైతం అవమానించారని కిషన్ రెడ్డి చెప్పారు. 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హిందువులను శిక్షించే విధంగా మత హింస బిల్లును రూపొందించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని గుర్తు చేశారు. కాగా, లోక్‌సభలో హిందువులపై ద్వేషపూరిత ప్రసంగం చేసిన రాహుల్ గాంధీ.. మొత్తం హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
బుధవారం । జులై । 03 । 2024
జనరల్ న్యూస్
07

# వినూత్నంగా ఆలోచించండి





### ప్రజలకు జవాబుదారీగా ఉండాలి
### తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దాలి
### వారానికో రోజు క్షేత్ర స్థాయి పర్యటన
### నెలకోసారి జిల్లా అధికారులతో సమీక్ష
### త్వరలోనే సీఎం జిల్లాల పర్యటనలు
### ఐఏఎస్ అధికారులకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్,జూలై2(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఐఏఎస్ అధికారులందరూ విధిగా తమ పరిధిలోని శాఖలు, విభాగాలపై పట్టు సాధించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రజా పాలనను అందించేందుకు అందరూ బాధ్యతగా పని చేయాలని దిశా నిర్దేశర చేశారు. అందరూ కలిసికట్టుగా పని చేసి ప్రజలకు సుపరిపాలనను అందించి తీరాలని చెప్పారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైన ప్రక్షాళన చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఫ్లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు పలువురు ముఖ్యమంత్రులతో పని చేసిన అనుభవమున్న అధికారులు ఇప్పటికీ కీలక విభాగాల్లో ఉన్నారని, ఎప్పటి కప్పుడు ఆ ప్రభుత్వ ప్రాధాన్యాతలను గుర్తించి అధికారులు తమ పనితీరును చాటుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు మేలు జరిగే పనులు చేయాలనే సంకల్పంతో విధులు నిర్వహించాలని, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని కోరారు. సచివాలయంలో మంగళవారం అన్ని విభాగాల కార్యదర్శులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేమయ్యారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి ఈ సమీక్షలో పాల్గొన్నారు. మొత్తం 29 విభాగాలకు చెందిన ఐఏఎస్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అధికారులందరూ ఏకతాటిపై పని చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. సచివాలయం నుంచి క్షేత్రస్థాయి వరకు అందరూ తమ విభాగాలపై పట్టు సాధించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల్లో అయిదు గ్యారంటీలను అమలు చేసిందని సీఎం చెప్పారు. తర్వాత వంద రోజులు ఎన్నికల కోడ్ కారణంగా ప్రభుత్వ కార్యక్రమాలు, పనులు నిలిచిపోయాయని, ఇకపై అధికారులు విధిగా పరిపాలనపైనే దృష్టి సారించాలని ఆదేశించారు. దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని అన్నారు. తమ శాఖల పని తీరును మెరుగుపరిచేందుకు అవసరమైతే అధికారులు, సిబ్బంది ప్రక్షాళన చేసుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే కొత్త కార్యక్రమాలు, వినూత్న ఆలోచనలను ఎప్పటికప్పుడు నేరుగా సీఎంవోతో పంచుకోవాలని సూచించారు. ఒక్కో అధికారి ఒక్కో ఎ÷-లాగ్ షిప్ ఐడియాను రెండు వారాల్లో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. ప్రజలకు సుపరిపాలనను అందించేందుకు అధికారులు క్రమశిక్షణ పాటించాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తించి ప్రజా ప్రయోజనాలకు ప్రాదాన్యమివ్వాలని సీఎం చెప్పారు. వేళాపాళలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి రోజు టైమ్ ప్రకారం సెక్రేటేరియట్లో అందుబాటులో ఉండాలని కోరారు. కేవలం ఆఫీసులకు పరిమితం కాకుండా తమ విభాగం పనితీరును పర్యవేక్షించేందుకు వారానికి ఒక రోజు విధిగా జిల్లాలకు క్షేత్ర పర్యటనకు వెళ్లాలని ఆదేశించారు. నెలకోసారి అన్ని జిల్లాల ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని, సంబంధిత విభాగం చేపట్టిన కార్యక్రమాలు, జరుగుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలని సూచించారు. చాలా జిల్లాల్లో కలెక్టర్లు ఆఫీసులు దాటడం లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారులు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలని, తమ అనుభవంతో సుపరిపాలన విధానాలు అమలు చేయాలని సూచించారు. విధిగా కలెక్టర్లు కూడా క్షేత్ర పర్యటనకు వెళ్లేలా చూడాలని ముఖ్యమంత్రి సీఎస్ను ఆదేశించారు. ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ సేవలందించే అన్ని విభాగాలను అప్పుడప్పుడు విజిట్ చేయాలని చెప్పారు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు, అనూహ్యంగా జరిగే సంఘటనలు, దుర్ఘటనలన్నింటా అధికారులు సత్వరమే స్పందించాలని కోరారు. అన్ని శాఖల్లో మెరుగైన విధానాలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని సీఎం గుర్తు చేశారు. వ్యక్తుల ఇష్టాయిష్టాలతో తమ ప్రభుత్వానికి సంబంధం లేదని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. వ్యక్తిగతంగా అధికారులపై రాగద్వేషాలేమీ లేవని, కేవలం పని తీరు ఆధారంగానే అధికారులకు తదుపరి ఉన్నత అవకాశాలుంటాయని, బాగా పని చేసే వారికి ప్రోత్సాహకాలుంటాయని సీఎం అధికారులకు భరోసా ఇచ్చారు. లేనిపోని సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని, ముఖ్యమంత్రి కార్యాలయం ఇచ్చే సలహాలు సూచనలు పాటించాలని చెప్పారు. త్వరలోనే వారానికో జిల్లా పర్యటనకు వెళుతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులతో పాటు క్షేత్ర స్థాయిలో వివిధ కార్యక్రమాల అమలు తీరును స్వయంగా పరిశీలిస్తానని చెప్పారు. అక్కడి ప్రజలను కలుసుకునేలా తన పర్యటన ఉంటుందని అధికారులను అప్రమత్తం చేశారు. త్వరలోనే తన జిల్లా పర్యటనల షెడ్యూలు విడుదల చేస్తామని చెప్పారు.

## ఇక ఆన్‌లైన్‌లో సిఎం రిలీఫ్‌ఫండ్ దరఖాస్తులు

### వెబ్‌సైట్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల స్వీకరణపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరించనుంది. ఈ మేరకు వెబ్‌సైట్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈనెల 15 వరకు ప్రజల నుంచి ఆఫ్‌లైన్‌లో వచ్చే వినతులను అధికారులు స్వీకరిస్తారు. ఆ తర్వాత నుంచి ఆన్‌లైన్‌లో మాత్రమే సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. అనారోగ్యం బారిన పడిన వారు వైద్య చికిత్సకు ప్రభుత్వ సాయం కోసం సీఎంఆర్ఎఫ్‌లో దరఖాస్తు చేసుకునే వీలుంటుంది. పరిశీలన అనంతరం ప్రభుత్వం అర్హత కలిగిన వారికి సాయం అందజేస్తుంది. పారదర్శకత కోసమే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఊపందుకున్న మంత్రివర్గ విస్తరణ

### గవర్నర్‌తో స్పీకర్, మండలి ఛైర్మన్ భేటీ
### విడిగా కలిసిన సిఎస్ శాంతికుమారి
### నేడు ఢిల్లీకి వెళ్లనున్న సిఎం రేవంత్ ?

**హైదరాబాద్,జూలై2(పీపుల్స్ మోటివేషన్) :**

మంత్రివర్గ విస్తరణపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలవగా తాజాగా మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్

గడ్డం ప్రసాద్ కుమార్, సిఎస్ శాంతికుమారిలు వేర్వరుగా గవర్నర్‌ను కలిశారు. ఎక్కువసార్లు గెలిచిన ఎమ్మెల్యేలు, ఎన్నికల ముందు చేరికల సమయంలో ఇచ్చిన హామీలు, సామాజిక న్యాయం తదితర అంశాల ప్రాతిపదికన విస్తరణ జరుగుతుందని పార్టీవర్గాలు పేర్కొంటున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 3న దిల్లీకి వెళ్లే అవకాశముంది. గత వారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఇంట్లో జరిగిన సమావేశంలో సీఎంతోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపా దాస్‌మున్షీ పాల్గొన్నారు. మళ్లీ వీరంతా పాల్గొంటారా... ముఖ్యమంత్రే అధిష్ఠానంతో చర్చించి ఖరారు చేస్తారా అన్నది చూడాల్సి ఉంది. నిబంధనల ప్రకారం మంత్రివర్గంలోకి మరో ఆరుగురిని తీసుకోవచ్చు. ప్రస్తుతం నలుగురు,ఐదుగురికి అవకాశం ఇస్తారని, మిగిలిన ఖాళీలను తర్వాత నింపుతారని తెలుస్తోంది. మంత్రులతోపాటు ఉప సభాపతి, చీఫ్ విప్, పీసీసీ అధ్యక్షుడిని ఎంపిక చేసే అవకాశముంది. మొత్తంగా ఏడెనిమిది మందికి ఈ పదవులు లభించొచ్చు. ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు ప్రస్తుతం మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదు. ఉమ్మడి రంగారెడ్డి నుంచి స్పీకర్ ఉన్నారు. ఇదే జిల్లా నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తమ ప్రయత్నాల్లో ఉన్నట్లు సమాచారం. హైదరాబాద్‌లో కాంగ్రెస్ టికెట్‌పై గెలిచిన వారెవ్వరూ లేరు. భారాస నుంచి దానం నాగేందర్ చేరినా, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి మంత్రివర్గ విస్తరణలో అవకాశం ఉండదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ప్రస్తుతం జూపల్లి కృష్ణారావు ఉండగా, ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించినందున మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్‌కు అవకాశం రానుంది. ఉమ్మడి నిజామాబాద్ నుంచి సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పేరు బలంగా వినిపిస్తోంది. ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరేటప్పుడు ఇచ్చిన హామీ మేరకు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి పదవి దక్కుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఉమ్మడి నల్గొండ నుంచే దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ పేరు కూడా వినిపిస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌కు అవకాశముండగా, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్‌రావు గట్టిగా ప్రయత్నిస్తున్నారని పార్టీవర్గాలు తెలిపాయి. ఉమ్మడి వరంగల్ నుంచి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కూడా గట్టిగానే ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఎవరి ప్రయత్నాలు ఎలా ఉన్నా... మంత్రివర్గ విస్తరణలో సామాజిక సమీకరణాలు కీలక భూమిక పోషించనున్నాయి. పీసీసీ అధ్యక్ష పదవిని బీసీలకు ఇస్తే... లంబాడాల నుంచి ఒకరికి ఉపసభాపతి లేదంటే చీఫ్ విప్ దక్కే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ పదవుల్లో ఒకదానికి డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ పేరును సైతం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పీసీసీ అధ్యక్ష పదవిని ఎస్టీలకిస్తే ఇతర పదవుల్లో సమీకరణాలు మారతాయి. బుధవారం నుంచి కాంగ్రెస్ అధిష్ఠానంలోని ముఖ్య నాయకులు అందుబాటులో ఉంటారు. అదేరోజు సీఎంతో ఇతర నాయకులు దిల్లీకి వెళ్లి తుది నిర్ణయం తీసుకొనే అవకాశముంది. పీసీసీ నూతన అధ్యక్షుని నియామకంపై తుది నిర్ణయం కోసం కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరోసారి దిల్లీకి వెళ్లనున్నారు. ఇప్పటికే కొంత కసరత్తు జరిగినా, ఈ వారంలో తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉండటంతో మరోసారి పార్టీ అధిష్ఠానంతో చర్చించనున్నారు.

## పుణె శివారు ప్రమాదంలో ఐదుగురు మృత్యువాత

**నారాయణఖేడ్,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

మహారాష్ట్రలోని పుణె శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన ఐదుగురు యువకులు మృతిచెందారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన ఆరుగురు యువకులు అజ్మేర్ దర్గా సందర్శనకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో పుణె శివారులోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురైంది. మహబూబ్ ఖురేషి, ఫిరోజ్, ఖురేషి, రఫిక్, ఫిరోజ్ కురేషి, మజీద్ పటేల్ ఘటనా స్థలిలోనే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన సయ్యద్ అమర్‌ను పుణె ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులంతా 25 ఏళ్ల లోపు వారేనని పోలీసులు తెలిపారు.

## మత మార్పిళ్లకు రాజ్యాంగంలో ఎక్కడా చోటు లేదు

### మత మార్పిళ్లను ప్రోత్సహిస్తే మెజార్టీ మైనార్టీ కాగలదు
### అలహాబాద్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు

**లక్నో,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

సామూహిక మత మార్పిడులను కొనసాగడానికి అనుమతించిన పక్షంలో ఒకరోజు దేశంలోని మైనారిటీ జనాభా మెజారిటీ జనాభాగా మారిపోతుందని అలహాబాద్ హైకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఉత్తర్ ప్రదేశ్ చట్ట వ్యతిరేక మత మార్పిడుల నిషేధ చట్టం అరెస్టయిన కైలాష్ అనే నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ సింగిల్ బెంచ్ న్యాయమూర్తి జస్టిస్ రోహిత్ రంజన్ అగర్వాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంలోని 25 అధికరణలో మత స్వేచ్ఛను కల్పించారే తప్ప మత మార్పిడులను కాదని న్యాయమూర్తి సోమవారం జారీచేసిన తన ఉత్తర్వులలో పేర్కొన్నారు. మతాన్ని ప్రోత్సహించాలని రాజ్యాంగంలో పేర్కొన్నారని, దీనికి అర్థం ఒక వ్యక్తిని ఒక మతం నుంచి మరో మతానికి మార్చడం కాదని న్యాయమూర్తి చెప్పారు. ఈ కేసులో నిందితుడు ఢిల్లీలో జరిగిన ఒక మత సమ్మేళనానికి తమ గ్రామం నుంచి కొందరిని తీసుకువెళ్లి క్రైస్తవంలోకి మార్చినట్లు తీవ్రమైన ఆరోపణలు నమోదయ్యాయని న్యాయమూర్తి తెలిపారు. న్యూఢిల్లీలో జరిగే మత సమ్మేళనాలకు తమ గ్రామం నుంచి ప్రజలను తీసుకువెళుతున్న కైలాష్ అక్కడ వారిని క్రైస్తవంలోకి మార్చుతున్నట్లు దర్యాప్తులో తేలిందని న్యాయమూర్తి తెలిపారు. ఈ ప్రక్రియను ఇలాగే కొనసాగడానికి అనుమతి ఇస్తే ఏదో ఒకరోజు దేశంలోని మెజారిటీ జనాభా మైనారిటీగా మారిపోగలరని ఆయన చెప్పారు. మత మార్పిడుల కోసం జరిగే ఇటువంటి మత సమ్మేళనాలను వెంటనే నిలిపివేయాలని న్యాయమూర్తి ఆదేశించారు.

## అంబానీ కుటుంబం ఉదారత

### 50 జంటలకు సామూహిక పెళ్లిళ్లు
### భారీగా కానుకలు అందించి అభినందనలు

**ముంబయి,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ,రాధికా మర్చెంట్ పెళ్లి సందడి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ వేడుకల్లో భాగంగా మంగళవారం పేద కుటుంబాలకు చెందిన 50 జంటలకు సామూహిక పెళ్లిళ్లు జరిపించారు. ముంబయి సమీపంలోని రిలయన్స్ కార్పొరేట్ పార్క్ ఇందుకు వేదికైంది. దీనికి రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ, ఆయన సతీమణి నీతా అంబానీ, పెద్ద కుమారుడు ఆకాశ్, కోడలు శ్లోక, కుమార్తె ఈశా, అల్లుడు ఆనంద్ హాజరయ్యారు. అలాగే కొత్త జంటల తరఫున కొందరు బంధువులు ఈ కార్యక్రమంలో భాగమయ్యారు. రాబోయే రోజుల్లో ఇలా మరిన్ని వివాహాలు జరిపిస్తామని ముకేశ్ కుటుంబం పేర్కొంది. ఈ సందర్భంగా కొత్త జంటలకు భారీగా కానుకలు అందాయి. బంగారు మంగళసూత్రం, వివాహ ఉంగరాలు, ముక్కుపుడక, వెండి మెట్టెలు, పట్టీలు అందించారు. అలాగే పెళ్లి కుమార్తెకు స్త్రీ ధనం కింద రూ.1.01 లక్షల చెక్ అందించారు. అంతేగాకుండా ఒక ఏడాదికి సరిపడా సరకులు అందజేశారు. గ్యాస్ స్టవ్, మిక్సీ, ఫ్యాన్, పరుపులు, దిండ్లు, గిన్నెలు కూడా ఉన్నాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అతిథులందరికి భారీ విందు ఏర్పాటుచేశారు. నూతన దంపతులు ముకేశ్-నీతా వద్ద ఆశీర్వాదం తీసుకున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి. ఇదిలా ఉంటే.. పారిశ్రామికవేత్త వీరెన్ మర్చెంట్ కుమార్తె రాధికతో అనంత్ అంబానీ వివాహం జులై 12న జరగనుంది. ముంబయిలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లో గల జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ వేదిక కానుంది. మూడు రోజుల పాటు పెళ్లి వేడుకలు జరగనున్నాయి. జులై 12న ముఖ్య ఘట్టమైన 'శుభ్ వివాహ్'తో మొదలయ్యే ఈ సెలబ్రేషన్స్.. జులై 13న 'శుభ్ ఆశీర్వాద్', జులై 14న 'మంగళ్ ఉత్సవ్'తో ముగుస్తాయి. ఇక, గుజరాత్‌లోని జామ్‌నగర్ వేదికగా ఈ ఏడాది మార్చి 1-3 వరకు అనంత్-రాధిక ప్రీవెడ్డింగ్ వేడుకలు ఘనంగా జరిగాయి. దేశ, విదేశాల్లో పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. వారికి అంబానీ కుటుంబం గ్రాండ్‌గా ఆతిథ్యమిచ్చింది. ఇప్పటికే ఆహ్వాన పత్రికకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

## సిఎం రేవంత్‌తో నోకియా బృందం భేటీ

**హైదరాబాద్,జూలై2(పీపుల్స్ మోటివేషన్):**

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో నోకియా జర్మనీ ప్రతినిధి బృందం మర్యాదపూర్వక భేటీ అయ్యింది. ఈ భేటీలో పాల్గొన్న నోకియా గ్లోబల్ హెడ్ మార్టీన్, సేల్స్ హెడ్ మ్యాన్క్స్, గ్లోబల్ డైరెక్టర్ వెంకట్, రాజేష్, సీస్ రావ్, పద్మజ, ఎమ్మెల్యే మదన్ మోహన్ ఉన్నారు. అలాగే సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియన్ పారా సైక్లింగ్ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# నాని సరిపోదా శనివారం నుంచి సాంగ్ విడుదల




న్యాచురల్ స్టార్ నాని కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం'. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని 31గా తెరకెక్కుతున్న సరిపోదా శనివారం నుంచి ఇప్పటికే మేకర్స్ మ్యూజికల్ హీట్ వేవ్ షురూ చేశారని తెలిసిందే. సూర్య మ్యాడ్‌నెస్ కౌంట్ డౌన్ షురూ.. అంటూ ఫస్ట్ సింగిల్ గరం గరం సాంగ్‌ను విడుదల చేయగా నెట్టింట హల్ చల్ చేస్తోది. ఈ మూవీని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.ఈ చిత్రం ఇతర భాషల్లో టైటిల్‌తో విడుదలవుతుంది. ఈ మేరకు గరం గరం సాంగ్‌ను తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేశారు. అంటే సుందరానికి తర్వాత నాని-వివేక్ ఆత్రేయ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంక ఆరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ యాక్టర్ ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తోంది. గ్యాంగ్‌లీడర్ తర్వాత నాని, ప్రియాంకా మోహన్ కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది.

# పూర్తి కావస్తున్న గేమ్ ఛేంజర్ షూటింగ్





టాలీవుడ్ సినీ జనాలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కాగా ఈ చిత్రం చాలా కాలం నుంచి షూటింగ్ జరుపుకుంటుందని తెలిసిందే. ఇంతకీ సినిమా ఎప్పుడు పూర్తవుతుందో.. కొత్త అప్‌డేట్స్ ఎప్పుడు వస్తాయోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానుల కోసం శంకర్ కాంపౌండ్ నుంచి ఓ క్లారిటీ వచ్చేసింది. గేమ్ ఛేంజర్ షూటింగ్ ఇంకా 10-15 రోజులు మాత్రమే మిగిలి ఉందని శంకర్ చెప్పాడు. ఇండియన్ 2 విడుదలవగానే వీలైనంత త్వరగా గేమ్ ఛేంజర్‌ను పూర్తి చేస్తానని చెప్పడంతో హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంటు న్నారు. ఈ మూవీలో సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్లర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరాయ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గేమ్‌ఛేంజర్‌లో రాంచరణ్ కథానుగుణంగా తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్.. కాగా తండ్రి పాత్రకు జోడీగా అంజలి కనిపించనుంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# వెంకటేశ్‌తో అనిల్ రావిపూడి చిత్రం

## యాక్షన్ నేపథ్యంలో మూవీ

గతేడాది 'భగవంత్ కేసరి' చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి తాజాగా మరో చిత్రానికి శ్రీకారం చుట్టారు. వెంకటేష్‌తో ఆయనొక సినిమా చేయబోతున్నారనే వార్త చాలాకాలంగా హల్‌చల్ చేస్తోంది. కొద్ది రోజుల క్రితం ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. 'ఎఫ్2', 'ఎఫ్3' చిత్రాల తర్వాత వెంకటేశ్ తో అనిల్ పని చేస్తున్న చిత్రమిది. ఇందులో ఓ నాయికగా మీనాక్షి చౌదరిని ఇప్పటికే ఎంపిక చేశారు. తాజాగా మరో నాయిక పాత్ర కోసం ఐశ్వర్య రాజేశ్‌ని తీసుకున్నట్లు ఆయన తెలిపారు. బాపట్ల జిల్లా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన స్క్రిప్ట్ ను స్వామి పాదాల చెంత ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ 'యాక్షన్ నేపథ్యంలో సాగే సినిమా ఇది. ఇందులో వెంకటేశ్ భార్యగా ఐశ్వర్య, ఆయన ప్రియురాలి పాత్రలో మీనాక్షి చౌదరి కనిపించనున్నారు. ఈ నెల 3 నుంచి చిత్రీకరణ మొదలుపెడతాం. నవంబరులో పూర్తి చేసి వచ్చే సంక్రాంతికి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అని అన్నారు. ఎస్.వి.సి సంస్థలో వస్తున్నా 58వ చిత్రమిది. దిల్ రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.







# ఇంటర్నెట్ మూవీ డేటాబేస్‌లో స్టోరీలైన్

## ప్రభాస్ రాజాసాబ్ కోసం అభిమానుల ఆత్రుత

ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి' విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ కావడంతో అభిమానులంతా ఆయన తర్వాత సినిమా 'రాజాసాబ్' కోసం ఎదురుచూస్తున్నారు. దీంతో ఆ సినిమాకు సంబంధించిన ప్రతీ వార్త వైరల్ అవుతోంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రంపై ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ 'ఇంటర్నెట్ మూవీ డేటాబేస్' పెట్టిన స్టోరీలైన్ సోషల్ మీడియాలో చర్చనీయాంశమైంది. దీనికి టాలీవుడ్ నిర్మాత శ్రీనివాస కుమార్(ఎస్‌కెఎన్) ఫన్నీ రిప్లై ఇచ్చారు. ఇంటర్నెట్ మూవీ డేటాబేస్ 'రాజాసాబ్' స్టోరీ లైన్‌ను తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. 'కొన్ని దుష్టశక్తుల వల్ల ఎదురయ్యే కష్టాలను ప్రేమజంట ఎలా ఎదుర్కొంది' అనే అంశంతో సినిమా రూపొందుతున్నట్లు తెలిపింది. ఈ స్టోరీలైన్ వైరల్ కావడంతో టాలీవుడ్ నిర్మాత స్పందించారు. 'ఐఎమ్‌డీబీ' టీమ్ చాలా తెలివైనది. 'రాధేశ్యామ్' స్టోరీ లైన్‌ను ఈ సినిమాకు కూడా కాపీ చేసింది. సిల్లీ ఫెలో' అని రిప్లై పెట్టారు. దర్శకుడు మారుతి కూడా గతంలో ఐఎమ్‌డీబీ పెట్టిన స్టోరీలైన్‌పై స్పందించిన సంగతి తెలిసిందే. 'అరెరే.. నాకు ఈ స్టోరీలైన్ గురించి తెలియక మరో స్క్రిప్ట్‌తో సినిమా తీస్తున్నాను. ఇప్పుడు ఐఎమ్‌డీబీ సమాజం నా స్క్రిప్ట్‌ను అంగీకరిస్తుందో, లేదో అని ఆయన రాసుకొచ్చారు. 'రాజాసాబ్' విషయానికొస్తే.. ఎలాంటి ప్రచారం లేకుండా దీన్ని ప్రారంభించారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ తదితరులు ప్రభాస్‌తో ఆడి పాడనున్నారు. ఇప్పటికే పలు షెడ్యూళ్ల షూటింగ్ కూడా పూర్తయింది. ఇందులో ప్రభాస్ సరికొత్త పాత్రలో కనిపించనున్నారు.




# డబుల్ ఇస్మార్ట నుంచి సాంగ్ విడుదల

రామ్ పోతినేని ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతోన్న 'డబుల్ ఇస్మార్ట్'లో నటిస్తున్నారు. ఇది 2019లో విడుదలై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌ను అందుకున్న 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్. ఈ సినిమాలో హీరోయిన్‌గా కావ్య థాపర్ నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్, అలీ, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మి కౌర్ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమా ఆగస్టు 15న విడుదలవుతోంది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్ అందరికీ మంచి కిక్ ఇచ్చి.. సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. సోమవారం ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను 'మాస్ సాంగ్ ఆఫ్ ది ఇయర్' అంటూ మేకర్స్ విడుదల చేశారు. 'స్టెప్పామార్' అంటూ సాగే ఈ పాట హై ఎనర్జిటిక్ మాస్ మూమెంట్స్‌తో సాగింది. ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యం అందించగా, అనురాగ్ కులకర్ణి, సాహితీ ఆలపించారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ సాంగ్‌కు మణిశర్మ సంగీతం అందించారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com